నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
గురువారం 16 జనవరి 2025 www.navatelangana.com

ఐదవ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు



నవతెలంగాణ-నిజాంపేట

నస్కల్ రోడ్డు నిర్మాణ కొరకై చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి ఐదవ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా బుధవారం విద్యార్థులు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నస్కల్, నందగోకుల్, రాంపూర్, నగరం, గ్రామాలకు గత రెండు సంవత్సరాల నుండి రోడ్డు బాగోలేకపోవడంతో బస్సు సౌకర్యం లేక ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. ఈ నాలుగు గ్రామాల విద్యార్థులు పై చదువుల నిమిత్తం రామాయంపేట, సిద్దిపేట,కు వెళ్లాలన్నా కాలినడకన లేదా రోడ్డుపై వెళ్లే వారిని లిఫ్ట్ అడిగే పరిస్థితి నెలకొందన్నారు ఇకనైనా ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే స్పందించి రోడ్డు పనులను ప్రారంభించాలని లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దుబాసి సంజీవ్, దొంతరమైన దుర్గయ్య, మెట్టు లింగం, పాగాల ఎల్లం యాదవ్, స్వామి గౌడ్, నర్సింలు, విద్యార్థులు అనిల్, బాబు, నవీన్, అనిల్, దయాకర్, రమేష్, , తదితరులు పాల్గొన్నారు.

ఘనపురం ప్రాజెక్టుకు సింగూరు నీరు విడుదల

నవతెలంగాణ -పాపన్నపేట

యాసంగి వంట కోసం సింగూరు నుంచి ఘనపురం ప్రాజెక్టుకు బుధవారం నీటిని విడుదల చేశారు. ఘనపురం అయకట్టు పరిధిలోని 21,625 ఎకరాల సాగుకు సుమారు 3 టీఎంసీల నీరు ఆవసరమవుతుంది. ఇందులో మొదటి విడతగా 0.35 టీఎంసీ నీటిని కలబ్‌రేర్ జెన్కో ప్రాజెక్టు నుండి విడుదల చేశారు. గురువారం వరకు నీరు ఘనపురం ప్రాజెక్టును చేరుతుందని, పశువుల కాపరులు, మత్స్యకారులు మంజీర నదిలోకి వెళ్ళొద్దని అధికారులు సూచించారు.

అంబారిపై అయ్యప్పస్వామి స్వర్ణాభరణాల ఊరేగింపు



నవతెలంగాణ-సంగారెడ్డి : మకర సంక్రాంతి పండుగ పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా కేంద్రంలో శ్రీ మణికంఠ అయ్యప్ప ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సాహితీ రాము గురుస్వామి ఆధ్వర్యంలో అంబారిపై అయ్యప్పస్వామి స్వర్ణాభరణాలు, అయ్యప్ప విగ్రహంతో ఊరేగింపు మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం సంజీవ్ నగర్ హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపును జ్యోతిర్వాస్తు విద్యాపీఠం పీఠాధిపతి డా:మహేశ్వర శర్మ సిద్ధాంతి ప్రారంభించారు. ఊరేగింపును పాత బస్టాండ్ శ్రీనవరత్నాలయ దేవస్థానం వరకు కేరళ వాయిద్యాలు, మహిళల కోలాటం, అయ్యప్ప స్వాముల ఆటపాటలతో వైభవంగా జరిగిన ఊరేగింపు మహోత్సవంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, శ్రీ మణికంఠ అయ్యప్ప ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు జయప్రకాశ్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి విశ్వనాథరావు, ఆలయ కమిటీ సభ్యులు, గురు స్వాములు, భక్తులు మహిళలు పాల్గొన్నారు.

అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు అందాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో ఇంచార్జి మంత్రి కొండ సురేఖ







నవతెలంగాణ-సంగారెడ్డి/మెదక్/సిద్దిపేట కలెక్టరేట్

ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా సమర్థవంతంగా కార్యాచరణను అమలు చేయాలని ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ కలెక్టర్లను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే పరమావధిగా ఈ నెల 26 నుంచి అమలు చేయనున్న నూతన పథకాలను నిబద్ధతతో అమలు చేసి, ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని మంత్రి సురేఖ సూచించారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 26 జనవరి 2025 నాటికి 75 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు నిర్ణయించింది. ఈ నేపథ్యంలో మంత్రి సురేఖ సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు వల్లూరు క్రాంతి, రాహుల్ రాజ్, మిక్కిలినేని మను చౌదరిలతో ఢిల్లీ నుంచి గూగుల్ మీట్ ద్వారా సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పథకాల అమలు విధివిధానాలు, లబ్దిదారుల ఎంపిక, క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలపై మంత్రి సురేఖ కలెక్టర్లతో చర్చించారు. రాజకీయ ప్రమేయం లేకుండా, మానవతా దృక్పథంతో పథకాల ప్రయోజనాలు పేద ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ దిశగా ప్రభుత్వ పరంగా సంపూర్ణ సహకారం అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. భూ భారతి పోర్టల్‌లో నమోదైన పట్టాదారులు మాత్రమే రైతు భరోసా పథకం కింద అందించే ఆర్థిక సహాయానికి అర్హులని మంత్రి సురేఖ కలెక్టర్లకు స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా అందేలా కఠినంగా విధివిధానాలను అమలు చేయాలని నిర్దేశించారు. రియల్ భూములు, నాలా కన్వర్ట్ అయిన భూములు, లే ఔట్ భూములు, మైనింగ్ భూములు, గోదాములు, ఫంక్షన్ హాళ్ళు నిర్మించిన భూములు తదితర భూములకు ఈ పథకం వర్తించదని స్పష్టం చేశారు. జిల్లా, మండల స్థాయిలో ఈ పథకం అమలుకు నోడల్ ఆఫీసర్ల సేవల వినియోగించుకోవాలని సూచించారు. తమ భూములకు సంబంధించిన వివరాలను రైతుల నుంచి డిక్లరేషన్ తీసుకుంటే భవిష్యత్ అవసరాలకనుగుణంగా వుంటుందని, ఈ దిశగా ఆలోచన చేయాలని మంత్రి సురేఖ కలెక్టర్లకు సూచించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలుకు కుటుంబాన్ని యూనిట్ తీసుకుంటున్నట్లు మంత్రి కలెక్టర్లకు తెలిపారు. ఆయా జిల్లాల్లోని జాబ్ కార్డుల వివరాలను మంత్రి సురేఖ ఆరా తీశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో భాగంగా అమలు చేస్తున్న విధివిధానాలను మంత్రి సురేఖ కలెక్టర్లతో చర్చించారు. గ్రామసభలు, మున్సిపాలిటీలు, కార్పోరేషన్లలోని వార్డుల్లో అర్హుల జాబితాల రూపకల్పనపై మంత్రి సురేఖ కలెక్టర్లను ఆరా తీశారు. జనవరి 26 నాటికి లబ్దిదారుల జాబితాను వెల్లడించే విధంగా సన్నద్ధంగా వుండాలని సూచించారు. ఇందిరమ్మ కమిటీలతో సంప్రదించి లబ్దిదారుల ఎంపిక పూర్తి పారదర్శకతతో జరిగేలా కార్యాచరణను అమలు చేయాలని కలెక్టర్లను మంత్రి నిర్దేశించారు. సర్వసన్నద్ధంగా వుండి జనవరి 26 నుంచి నూతన పథకాల అమలులో ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా అత్యుత్తమ పనితీరును కనబర్చాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు. ఈ వీడియో సమీక్ష సమావేశంలో, ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, ఉమ్మడి మెదక్ జిల్లా నోడల్ ఆఫీసర్ హరి చందన, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, పిడి డిఆర్డిఏ జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జడ్పీ సీఈవో జానకి రెడ్డి, పిడి హౌసింగ్ చలపతిరావు రెవిన్యూ డివిజనల్ అధికారులు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంగారెడ్డిలో 25న భారీ బహిరంగ సభ

- సీపీఐ(ఎం) బహిరంగ సభ పోస్టర్ విడుదల
- సీపీఐ(ఎం) ఎర్రజెండా మహాసభలకు ముమ్మర ఏర్పాట్లు
- 17న జిల్లా వ్యాప్తంగా పార్టీ జెండావిష్కరణలు
- జనవరి 25న సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బృందా కారత్ రాక
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు





నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలో తొలిసారిగా జరుగుతున్న సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మసభలను జయప్రదం చేయాలని, ఈ సందర్భంగా జనవరి 25న సంగారెడ్డిలో జరిగే భారీ బహిరంగ సభ- ప్రదర్శనలో వేలాదిగా ప్రజలు పాల్గొనాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) ప్రతినిధి బృందంతో కలిసి బహిరంగ సభ పోస్టర్‌ను బుధవారంమ కేవల్ కిషన్ భవన్లో విడుదల చేశారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ మహాసభల సందర్భంగా ఈ నెల 17న జిల్లా వ్యాప్తంగా పార్టీ జెండా ఆవిష్కరణలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 25న సంగారెడ్డి ఐబి నుంచి జరిగే భారీ ప్రదర్శన బహిరంగ సభలో సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్, బీవీ రాఘవులు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములుతో పాటు సీపీఐ(ఎం) జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరుకానున్నారని తెలిపారు. జిల్లాలో సీపీఐ(ఎం) బలమైన కార్మిక, కర్షక, రైతాంగ పోరాటాల నిర్వహించి ప్రజల మద్దతు పొందిందన్నారు. ఇప్పటికే సీపీఐ(ఎం) విధానాలు, పోరాటాలు, ఎర్రజెండా గొప్పదనాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి మహాసభల ప్రచారం చేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎర్రజెండా మహాసభలకు సహకరిస్తున్నారని తెలిపారు. బూర్జువా పార్టీలకు భిన్నంగా ప్రత్యామ్నాయ విధానాలతో సీపీఐ(ఎం) పని చేస్తుందన్నారు. రాబోయే కాలంలో మరిన్ని సమరశీల పోరాటాలు సాగించే దిశగా మహాసభల్లో నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బీరం మల్లేశం, మానిక్, సాయిలు, నర్సింలు, నాయకులు కృష్ణ, భూషణం, కొండల్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ భరోసాని రైతు కూలీలందరికీ అమలు చేయాలి

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు



నవతెలంగాణ-సిద్ధిపేట

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని రైతు కూలీలందరికీ అమలు చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రభుత్వాన్ని, మంత్రులను కోరారు. వర్చువల్‌గా బుధవారం నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా సమీక్షా సమావేశంలో పాల్గొన్న హరీశ్ రావు మంత్రి కొండ సురేఖతో మాట్లాడారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని కోతలు విధించకుండా అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో 50 లక్షల ఈజీఎస్ కార్డులు ఉంటే కోటి రెండు లక్షల మంది ఉపాధి హామీ కూలీలుగా పనిచేస్తున్నారని, వీరంతా కూలి పనికి వెళ్లే నిరుపేదలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతుల ఎక్కువగా ఉంటారన్నారు. రాష్ట్రంలో కోటి 2 లక్షల మంది వ్యవసాయ కూలీలు ఈ కార్డుల ద్వారా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్నారని, గుంట భూమి ఉన్న రైతులను ఉపాధి హామీ కూలీలుగా గుర్తించమని ప్రభుత్వం చెప్పడం దురదృష్టకరమన్నారు. ఒక్క సెంటు భూమి ఉన్నా కూలి కాదు అని చెబుతున్నదని, ఉపాధి హామీ పథకంలో ఈ ఏడాది 20 రోజులు పని దినాలు ఉంటేనే కూలిగా గుర్తింపు అనే నిబంధన కూడా సరైనది కాదన్నారు. అనారోగ్య సమస్యలతోనూ, ఇతర సమస్యలతోనూ పనికి వెళ్ళని కూలీలను ఉపాధి హామీ కూలీలుగా గుర్తించరని ప్రభుత్వం చెప్తున్నదని, ఈ నిర్ణయాన్ని కూడా ప్రభుత్వం మార్చి, రైతు కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని కోరారు. ఐదు గుంటలు ఉన్న రైతుకు ఏడాది రైతు భరోసా కింద రూ.1500 మాత్రమే వస్తాయని, ఐదు గుంటలు ఉన్న రైతుకు వ్యవసాయ కూలీ కింద రూ.12 వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద నష్టపోతారని, ప్రభుత్వం ఒకసారి ఆలోచించాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో ఇల్లు మంజూరైన వారు కొంత నిర్మించుకొని ఉన్నారని, ఇలాంటి ఇళ్లను పూర్తి చేసుకోడానికి ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని కోరారు. అందరూ పేదవారే కాబట్టి వెంటనే నిధులు విడుదల చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని హరీశ్‌రావు కోరారు.

సీపీఐ(ఎం)సభల జయప్రదానికి యాత్రలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్ పిలుపు



నవతెలంగాణ-మద్దూరు

జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరిగే సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా జరిగే జీపు జాతను, అమరవీరుల జ్యోతి యాత్రలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్ పిలుపునిచ్చారు. జీపు జాత ఈనెల 19న సిద్దిపేట పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహం నుంచి ప్రారంభించి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలను గ్రామాల్లో ప్రచారం చేస్తూ 25వ న సంగారెడ్డి పట్టణంలో జరిగే భారీ బహిరంగ జరిగే నాటికి సంగారెడ్డికి చేరుకుంటుం దని, ఈనెల 24వ న బైరాన్ పల్లి బురుజు నుంచి అమరవీరుల జ్యోతి యాత్ర ప్రారంభించి 25న సంగారెడ్డిలో జరిగే బహిరంగ సభకు చేరుకుం టుంది. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరవుతున్న సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ ఎంపీ బృందాకరత్ హాజరవుతు న్నట్లు ఆయన తెలి పారు. సీపీఐ(ఎం) దూల్మిట్ట మండల కమిటీ సమావేశం మండల కమిటీ సభ్యులు ఒంటె సత్యనారాయణ అధ్యక్షతన మండల పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా చొప్పరి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో సీపీఐ(ఎం) ప్రజల పక్షాన అనేక పోరాటాల నిర్వహిస్తూ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తుందని, అనేక విజయాలు పోరాటాల ద్వారా సాధించిందని, ఆ పోరాటాలను సమీక్షించుమ ని ప్రజలను సమస్యల నుండి విముక్తి చేయడానికి ఉద్యమాలు రూపొందించడానికి రాష్ట్ర నాలుగో మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. నీతి నిజాయితీ విలువలతో కూడిన రాజకీ యాలు చేస్తూ ప్రత్యామ్నాయ రాజకీయా లను ప్రజల ముందు ఉంచడానికి సీపీఐ(ఎం) మహాసభలు వేదిక కానున్నా యన్నారు. పాలకుల అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై కార్పొరేట్ అనుకూల విధానాలపై రానున్న కాలంలో ప్రజల్ని సమీకరించి ప్రజాస్వా మ్య, లౌకికతత్వ, రాజ్యాంగ పరిరక్షణ కోసం, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా బలమై న ప్రజా ఉద్యమా లు నిర్మించడా నికి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రత్యామ్నా యాలను ప్రజల ముందు ఉంచడానికి ఈ మహాసభలు వేదిక కానున్నా యన్నారు. ఆ నేపథ్యంలోని నాటి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కేంద్రమైన బైరాన్ పల్లి బురుజు నుంచి అమరవీరుల జ్యోతి యాత్రను 24 న ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి పోతిరెడ్డి రాజు, మండల కమిటీ సభ్యులు నర్మెట కాశి రాములు, మల్లం రమేష్, బుసన బోయిన రాజు, చిలువేరు మహేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలో పేదల సంక్షేమానికి పెద్దపీట

-డీసీసీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి

నవతెలంగాణ-వర్గల్

పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వర్గల్ మండల కేంద్రంలో రూ.25 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మెన్ నిమ్మ రంగారెడ్డి, మాజీ ఎంపీపీ మోహన్, మాజీ జెడ్పీటీసీ ప్రభుదాస్ గౌడ్, మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణతో కలిసి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలు అమలు చేస్తుండగా, త్వరలోనే అర్హులైన పేదలందరికీ ఇంటి నిర్మాణాలు చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అన్నదాతను ఆర్థికంగా ప్రోత్సహిస్తుండగా, పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు నేరుగా కొనుగోలు చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందని తెలిపారు. సాహసోపేత నిర్ణయాలతో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో ముందుకెళ్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, నాయకులు, పాల్గొన్నారు.



శ్రీ వాసవి మాత ఆలయంలో పసుపు కొమ్ము సమర్పణ



నవతెలంగాణ-సంగారెడ్డి

శ్రీ వాసవి మాత ఆలయములో పట్టణ ఆర్యవైశ్య మహిళ సంఘం, ఆలియా కమిటీ ఆధ్వర్యంలో 5క్వింటల్లా 16 కేజీల పసుపు కొమ్ములు అమ్మవారికి అర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి మాత ఆలయ కమిటీ ఛైర్మెన్ తోపాజి అనంతకిషన్ మ్యాడం రాధాకిషన్, జులకంటి మల్లేశం, విద్యాసాగర్, నామ భాస్కర్, మహిళా సంఘం అధ్యక్షులు ఆమెటి మాలతి రాణి, కృష్ణవేణి, తేజవతి, విశాల, నాగలక్ష్మి, అరుణ, పద్మ, స్వప్న, నాగ రత్న, సబిత, హేమలత, తదితరులు పాల్గొన్నారు.

నేత్రాల సేకరణ

నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణానికి చెందిన కబీర్ ఆనందరావు గుప్తా మృతి చెందగా వారి కుటుంబ సభ్యుల అనుమతితో నేత్రాలు సేకరించి, ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంకుకు పంపించినట్లు వైశ్య భవన్ అధ్యక్షులు అయిత బాల రాజేశం, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గంప శ్రీనివాస్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతుని కుమారుడు సిద్దేశ్వర్, వైశ్య భవన్ సభ్యులు ఐత చెందు, చీకోటి చంద్రశేఖర్, వాసవి క్లబ్ ప్రతినిధులు కొండూరి శ్రీనివాస్, గట్టు విట్టల్, తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లపై జిల్లాస్థాయి సమీక్ష

- జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్



నవతెలంగాణ-సిద్ధిపేటకలెక్టరేట్

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపై జిల్లా స్థాయి సమీక్షా సమావేశం కలెక్టరేట్‌లో బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ నిర్వహించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి ఆదేశాల మేరకు జిల్లాలోవాటికి అర్హులైన లబ్దిదారులకు అందించేందుకు జిల్లా యంత్రాంగం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారమే అందివ్వాలని సూచించారు. ముందుగా వీటికి క్షేత్రస్థాయిలో అవసరమైన బృందాల ఏర్పాటు ప్రక్రియ, ఏ రోజుకారోజు చేసే పని ఓక ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్ళాలని సూచించారు. ఎంపిక చేసిన సిబ్బంది గ్రామాల్లో , మున్సిపాలిటీల్లో పిల్డ్ వెరిఫికేషన్ అత్యంత పారదర్శకంగా, వేగంగా నిర్వహించి, లబ్దిదారుల ముసాయిదా జాబితను తయారు చెయ్యాలి. ప్రజాప్రతి నిధులు, అధికారుల సమక్షంలో సభలు నిర్వహించి లబ్దిదారుల జాబిత, ప్రభుత్వం చేపడుతున్న పథకాల గుర్తి చర్చించాలి. పూర్తి సమాచారాన్ని కంప్యూటరీకరణ చెయ్యాలి. అనంతరం జిల్లా మంత్రి వర్యులు సమక్షంలో ఆయా జాబితాను ఆమోదించుకుని గణతంత్ర దినోత్సవ మునా లబ్దిదారులకు పత్రాలు పంపిణి ఉంటుందని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియ గ్రామ స్థాయిలో బృందాలకు పర్యవేక్షణ చెయ్యాల్సిందిగా ఎంపిడిఓ, తహసీల్దార్‌లకు తెలిపారు. ఆయా మండలం లోని పుర్తి బాధ్యత మండల ప్రత్యేక అధికారులదే. సిబ్బందికి గాని ఇతర అదికారులకు ఎక్కడ ఎలాంటి సందేహలు ఎదురైన మీ పై అదికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిం చుకోవాలని సూచించారు. అందరు అధికారులు సమన్వ యంతో అర్హులైన ఏ ఒక్క లబ్దిదారుని పేరు మిస్ కాకుండా పని చేయ్యాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్డిఓలు సదానందం, చంద్రకళ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా డిసిఎస్ఓ తనూజ, డిఏఓ రాధిక, హౌసింగ్ ప్రోగ్రామ్ ఆపిసర్ దామోదర్ రాం, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు,ఎంపిడిఓలు, ఎంపీఓలు, పాల్గొన్నారు.

పలు మండలాల్లో ముగ్గుల పోటీలు





నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామాలయం దగ్గర సీనియర్ హ్యాండ్ బాల్ క్రీడాకారుడు ఏసీపీ బోయిని. గంగాధర్, సహకారంతో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో ప్రథమ స్థానంలో అల్ల. లావణ్య . ద్వితీయ స్థానంలో పిడిషెట్టి.రాజేశ్వరి. తృతీయ స్థానంలో శ్రీ రామ్ పావనిలు గెలపొందారు. వారికి బహుమతులను ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ జనార్దన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బూరుగు. నరసిహులు, హ్యాండ్ బాల్ అసోసియేషన్ మద్దూరు అధ్యక్షుడు బొయిని. మనోహర్, హ్యాండ్ బాల్ అసోసి యేషన్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి దామెర. మల్లేశం, గ్రామస్తులు .జగదీశ్వర్ గుప్తా, పాల్గొన్నారు

గజ్వేల్: గజ్వేల్ పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ ఎటిగడ్డ కిష్టాపూర్ గ్రామంలో ఏఎంసి డైరెక్టర్ వై నరసింహారెడ్డి, గ్రామ యువత ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా డీసీసీఅధ్యక్షులు తుంకుంట నర్సా రెడ్డి, ఏఎంసి చైర్మెన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, ఏఎంసి డైరెక్టర్ వై నర్సింహారెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏటిగడ్డ కిష్టాపూర్, వేముల గట్టుగ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గ్రామ యువతులు పాల్గొని సంస్కృతి సంప్రదాయాల కు అద్దం పట్టే విధంగా ముగ్గులు వేయడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు.ఈ కార్యక్రమం నిర్వహించిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగం రమేష్ గౌడ్, కర్ణకర్ రెడ్డి, పాలొగొన్నారు.

పదవి పైలం కుర్చీ ఖాయం

కుర్చీలో, దస్తి సీటు పక్కా

ఎన్నికల్లో ఏకగ్రీవంగా వార్డ్ మెంబర్ ఎన్నిక

నవతెలంగాణ-టేక్మాల్ 208

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికలు మొదలుపెట్టకముందే గ్రామస్థాయిలో రాజకీయ వేడి నెలకొల్పింది. నువ్వా నేనా అన్నట్టుగా రాజకీయం ప్రసవంతంగా నడుస్తున్న సందర్భంలో సాదాసీదా రాజకీయం కాకుండా ఏకంగా ఏకగ్రీవంగా ఓ వార్డ్ మెంబర్‌ని ఎన్నుకున్నారు. అది ఎక్కడో కాదు మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామం బల్లి కుంట తండాలో. గ్రామంలో మొత్తం 8 వార్డు మెంబర్లు ఉండగా అందులో 8వ వార్డు ఎస్టికి సంబంధించిన వార్డు కావడంతో వేల్పుగొండ గ్రామపంచాయతీ పరిధిలోగల బొల్లి కుంటతండాలో రచ్చబండ వద్ద తాండావాసులు పెద్దలు అందరు కూర్చొని ఒక్కతాటిపైకి వచ్చి తీర్మానించి తాండాకు చెందిన మూడవత్ అమ్రూ నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొని తీర్మానించుకోవడం జరిగింది. అనంతరం అమ్మనాయక్ శాలువాతో సత్కరించి ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రవీందర్, ప్రేమ్ కుమార్, రములు,శంకర్ నాయక్, సర్వన్, మాన్యనాయక్, గాంగ్య నాయక్, ఇత్యనాయక్, నర్సింలు, శంకర్, జైపాల్, ప్రకాశ్,సురేష్, తాండ యువకులు ఉన్నారు.



ప్రతి అక్షరం.. ప్రజల పక్షంగా నవతెలంగాణ

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్ : ప్రతి అక్షరం.. ప్రజల పక్షంగా నవతెలంగాణ పత్రిక ఉంటుందని నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ సెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ మంగళవారం మున్సిపల్ కార్యాలయం వద్ద నవ తెలంగాణ నూతన క్యాలెండర్ విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజల సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ నవ తెలంగాణ ఉంటుందని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తుందని, ప్రజల పక్షమన్నారు. ఈ కార్యక్ర మంలో నవ తెలంగాణ నారా యణఖేడ్ నవ తెలంగాణ విలే కరులు అరుణ్, సిద్ధి రాము లు, కౌన్సిలర్లు రాజేష్ రామ కృష్ణ, నర్సింలు, వివేకానంద, ఇతర కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



నిజాన్ని నిర్భయంగా రాసే పత్రిక నవతెలంగాణ

నవతెలంగాణ-మనూర్ : నిజం నిర్భయంగా రాసే పత్రిక నవతెలంగాణ అని నాగల్గిద్దా మనూర్ ఎస్సైలు బి.సాయిలు, శంకరయ్యలు అన్నారు. పోలీస్ స్టేషన్‌లో నూతన నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ప్రజల సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తుందన్నారు. అసత్య ప్రచారాలు మాని నిజం రాయాలన్నారు. సమాజంలో నవతెలంగాణ పత్రికకు ప్రత్యేకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విలేకరులు సిద్రామ్ అరుణ్, మాజీ సర్పంచ్ విట్టలరావు, పాటిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేయాలి

- తహసిల్దార్లు, ఎంపీడీవోలు, వ్యవసాయ అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులో మంజూరు పథకాలు అర్హులైన పేదలకు అందేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. బుధవారం సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని, తహసిల్దార్‌లు, ఎంపీడీవోలు, వ్యవసాయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు తదితర పథకాల లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి ఫిర్యాదులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సర్వేలో పెండింగ్ ఉన్న లబ్ధిదారుల వివరాలు సేకరించి తుది జాబితాను ఖరారు చేయాలని అధికారులకు సూచించారు. గతంలో నిర్మించి లబ్ధిదారులకు అందజేయని రెండు పడక గదుల ఇండ్లు వెంటనే లబ్ధిదారులకు అందజేసేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. సంపూర్తి ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రెండు పడక గదుల ఇండ్ల వద్ద అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తి పరదర్శకతతో జరిగేలా గ్రామాలు వార్డులలో గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారుల వివరాలను చదివి వినిపించి లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. 2025 జనవరి 26 న రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు అందించే కార్యక్రమాలు చెప్పట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల విజయవంతం కోసం రెవెన్యూ పంచాయతీరాజ్ వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఇలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా మానవతా దృక్పథంతో పథకాల ప్రయోజనాలు పేద ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. భూభారతి పోర్టల్ లో నమోదైన పట్టాదారులు మాత్రమే రైతు భరోసా పథకం కింద అందించే ఆర్థిక సహాయానికి అర్హులని కలెక్టర్ స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన భూములకే రైతు భరోసా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కలెక్టర్ తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేయాలన్నారు.ఈ వీడియో సమీక్ష సమావేశంలో, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, పిడి డిఆర్డిఏ జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జడ్పీ సీఈవో జానకి రెడ్డి, పిడి హౌసింగ్ చలపతిరావు రెవిన్యూ డివిజనల్ అధికారులు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



వాస్తవాలను వెలిక్కి తీసేది నవతెలంగాణ

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

వాస్తవాలను వెలికి తీయడంలో నవతెలంగాణ పత్రిక ముందు ఉంటుందని నారాయణఖేడ్ ఆర్డీవో అశోక చక్రవర్తి అన్నారు.. బుధవారం ఆర్డిఓ కార్యాలయంలో నవతెలంగాణ నూతన క్యాలెండర్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజల సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ నవ తెలంగాణ ఉంటుందని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తుందని, ప్రజల పక్షమన్నారు.. వాస్తవాలను వెలికి తీసి పరిష్కార మార్గాన్ని చూపించే పత్రిక అని అన్నారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ నారాయణఖేడ్ నవతెలంగాణ విలేకరి అరుణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శివకుమార్ పాటిల్, కాంగ్రెస్ డివిజన్ నాయకులు హనుమకొండ కృష్ణ, రాములు పాల్గొన్నారు.



పండగ పూట.. తప్పని నీటి కష్టాలు

నవతెలంగాణ-కొండాపూర్

ప్రభుత్వ నిర్వాకంతో పండుగ రోజుల్లోనూ ప్రజలకు నీటి కష్టాలు తప్పడం లేదు. అధికారులు నెల నెల జీతాలు తీసుకుంటున్నారు తప్ప ప్రజల కష్టాను పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజల ప్రజల అవసరాలు తీర్చడంలో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుందన్నారు. మండల పరిధిలోని దుబ్బకుంట తండాలో త్రాగునీటి సమస్యతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. పండుగల పూట కూడా ప్రజలకు త్రాగునీటి కష్టాలు తప్పడం లేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



మంత్రి దామోదర్ ఫోటో ఉన్న గాలిపటాల పంపిణీ

- కౌన్సిలర్ చిట్టిబాబు

నవతెలంగాణ-జోగిపేట

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని అందోల్ జోగిపేట మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు ఇంటింటికి గాలిపటాలను పంపిణీ చేశారు. మంగళవారం వార్డు పరిధిలోని ఇంటింటికి తిరుగుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఫోటోతో ప్రత్యేకంగా తయారు చేయించిన గాలిపటాలు, క్యాలెండర్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా సంక్రాంతి పండగ ప్రతి ఇంటిలో సుఖ సంతోషాలు వెదజల్లాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు.



మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మనూర్

మండలంలోని తుమ్నూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బ్రహ్మానంద రెడ్డి అనారోగ్యంతో ఆసుపత్రి లో చికిత్స పొంది ఇంటికి వచ్చారు. ఈ విషయం తెలుకొని నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే డా.పి సంజీవ్ రెడ్డి బుధవారం ఆయనను పరామశించారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాని సూచించారు. వారి వెంట విష్ణు వర్ధన్ రెడ్డి, చెందర్ రమేష్, రాంచేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



శివాలయంలో పూజలు చేసిన రాకేష్ శెట్కార్

నవతెలంగాణ-మనూర్

మనూర్ మండలంలోని బాధలగావ్ గ్రామములోని శివాలయంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ శెట్కార్ బుధవారం పూజలు చేశారు. ఆయనకు గ్రామస్థులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుభాష్ పాటిల్ సంగమేష్ పాటిల్ విజయకుమార్ లింగం పటేల్ పవన్ సంతోషకుమార్ యదుగొండ తదితరులు పాల్గొన్నారు.



మానసిక వ్యాధితో యాసిడ్ తాగి మహిళ మృతి

నవతెలంగాణ-వట్‌పల్లి

మానసిక వ్యాధితో బాధపడుతున్న మహిళా టాయిలెట్‌లోని యాసిడ్ త్రాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన వట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కేరూర్ గ్రామంలో మంగళవారం చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంతూరి రామమ్మ (61) గత నాలుగేళ్లుగా మానసిక వ్యాధితో బాధపడుతూ జీవనం గడుపుతున్నది.ఈ నెల 14న మధ్యాహ్నం బాత్రూంలోనికి వెళ్లి ఎంతసేపైనా బయటకు రాకపోవడంతో అనుమానించిన ఆమె భర్త రామప్ప తలుపును గట్టిగా నొక్కి చూడగా క్రింద పడి పొర్లుతుండడంతో వెంటనే జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డ్యూటీలో ఉన్న డాక్టర్ మెరుగైన వైద్యం కోసం సంగారెడ్డి ఆసుపత్రికి, అక్కడి నుంచి ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ రాత్రి 11 గంటల ప్రాంతంలో మృతి చెందింది. మృతురాలు పెద్దకొడుకు శివరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విఠల్ తెలిపారు



ప్రవీణ్ టీంకు మొదటి బహుమతి

నవతెలంగాణ-రాయికోడ్

కీర్తిశేషులు బదిలీ అనుమప్ప స్మారక జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌లో మండల పరిధిలోని ధర్మాపూర్ గ్రామానికి చెందిన ప్రవీణ్ పాటిల్ ఆధ్వర్యంలో పాల్గొన్న బసవరాజ్ ముదిరాజ్ వాలిబాల్ టీంకు మొదటి బహుమతి లభించింది. మొదటి బహుమతి ట్రోఫీతో పాటు రూ. 20,111ల నగదు బహుమతి గెలుపొందారు. ఈ సందర్భంగా ప్రవీణ్ పటేల్ మాట్లాడుతూ.. గ్రామాలలోని యువత క్రీడల పట్ల ఆసక్తి చూపించి క్రీడల్లో పాల్గొనాలన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం శారీర దారుణం పెంపుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ అవకాశాల్లో మనం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మచ్చేందర్, కిష్టయ్య, అనిల్ కుమార్, షాదుల్లా తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-రాయికోడ్

మండల కేంద్రమైన రాయికోడ్ జెడ్పీహెచ్‌ఎస్ 2005-06 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులందరూ వచ్చి తమ తమ పాత జ్ఞాపకాలను, తీపి గుర్తులను నెమరు వేసుకొని రోజంతా ఆడుతూ, పాడుతూ చాలా ఆనందంగా గడిపారు. వారికి విద్యను బోధించిన గురువులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అంజయ్య, ఉపాధ్యాయులు జగన్నాథం, రాజశేఖర్, సంగమేశ్వర్, బసప్ప, నాగన్న, నర్సింగ్ రావు, సునంద, అనిల్, వెంకటేశం, రాజేష్, రవి పూర్వ విద్యార్థులు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, వినయ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుభాష్, నర్సింలు, సందీప్ బిజెపి మాజీ మండల అధ్యక్షులు, మారుతి,తుకారాం, దత్తు,రాజు, రాజేష్, అల్తాఫ్, రవి వినోద్, అనిల్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



దేశవ్యాప్త క్రీడాకారులను రప్పించడం అభినందనీయం

- బిసివై పార్టీ జాతీయ అధ్యక్షులు రామచందర్ యాదవ్
- ఖీజర్ యాఫై గోల్డ్ కప్ విజేత డాలి సిసి నగర్ కర్నూల్

నవతెలంగాణ-జహీరాబాద్

దేశవ్యాప్త క్రీడాకారులను జహీరాబాద్ రప్పించి పది రోజులపాటు క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడం ఎంతో అభినందించదగ్గ విషయమని బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు రామచందర్ యాదవ్ అన్నారు. మంగళవారం జహీరాబాద్. క్రీడల్లో గెలుపోటములు సహజమని గెలిచిన వారికి గతం ఉంటుందని ఓడిన వారికి భవిష్యత్తు ఉంటుందని బిసి యువజన పార్టీ పట్టణంలోని క్రీడ మైదానంలో ఖీజర్ యాఫై గోల్డ్ కప్. 3 ఫైనల్ పోటిలు జరిగింది. టాస్ గెలిచి డాలి సిసి నగర్ కర్నూల్ మొదట బ్యాటింగ్ చేసింది. డాలి సిసి నిర్నిత 20 ఓవర్లలో ఆలౌట్ అయి 167 పరుగులు చేసింది. 168 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన నేషనల్ కలిమ్ ఎలేవేన్ 20 ఓవర్లలో 164 పరుగులకు ఆలౌట్ అవ్వడంతో 3 పరుగుల తేడాతో డాలి సిసి నగర్ కర్నూల్ ఖీజర్ యాఫై గోల్డ్ కప్. 3 విజేతగా నిలిచింది. అనంతరం ముఖ్య అతిథి బి సి వై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ స్థానికంగా ఇలాంటి గొప్ప కార్యక్రమం నిర్వహించి స్థానిక క్రీడాకారులలో క్రీడా స్ఫూర్తిని నింపుతూ స్థానికులు జాతీయ అంతర్జాతీయ పోటీలలో ఆడాలని, ఇలాంటి కార్యక్రమాలు గత మూడు సంవత్సరాల నుండి తరచుగా నిర్వహించిన ఖీజర్ యాఫైను అభినందించారు. అలాగే ఖీజర్ యాఫై అంచలంచలుగా ఎదుగుతూ ప్రజా ప్రతినిధి ఎదగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం క్రీడాకారుల విజ్ఞప్తి మేరకు మైదానం అభివృద్ధి కోసం రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. పండగ పూట జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలకు మంచి ఆహ్లాదాన్ని కల్పించేందుకు ప్రతి సంవత్సరం పది రోజులపాటు క్రికెట్ పోటీలను నిర్వహించడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. మాజీ టిజిఐడిసి చైర్మన్ మహమ్మద్ తన్వీర్ మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాంతంలో ఇలాంటి గొప్ప టోర్నమెంట్ నిర్వహించడం, జహీరాబాద్ యువకులకు క్రికెట్ అభిమానుల్లో స్ఫూర్తిని నింపి, జాతీయస్థాయిలో ఆటగాళ్లను తీసుకొచ్చి జహీరాబాద్ లో బాగారెడ్డి స్టేడియంలో ఆడించి స్థానిక క్రీడాకారులు స్ఫూర్తి నింపినందుకు ఖీజర్ యాఫై కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు వేళల్లో ప్రజలు బాగారెడ్డి స్టేడియం నిండిపోవడం క్రీడలపట్ల వారికి ఉన్నటువంటి ఆసక్తికి నిదర్శనమని అన్నారు. జెకె చారిటబుల్ ట్రస్ట్, జెకె కన్స్ట్రక్షన్స్ అధినేత బొమ్మ దేశెట్టి పాటిల్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు ని ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం నిర్వాహకులు ఖీజర్ యాఫై పర్యవేక్షణలో సాగింది. ముఖ్య అతిథులు సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి దేశెట్టి పాటిల్, శుక్లవర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నాగిరెడ్డి ,హర్షవర్ధన్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ మక్సుదలి, స్టాండింగ్ ప్రెసిడెంట్ పబ్బతి సంతోష్ కుమార్, మీడియా ఇంచార్జ్ సయ్యద్ మహబూబ్ అలీ, అబ్దుల్లా సిద్దికి,జ్యోతి పండల్,ఆదమ్ యాఫై, అబూద్ యాఫై, అధిల్ యాఫై, విజయ్ రాథోడ్, పబ్బతి రాకేష్, సంగమేశ్వర్ వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



కాలమానిని ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-సదాశివపేట

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సంఘం తెలంగాణ రాష్టం వారి కాలమానిని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులి మామిడి రాజు బుధవారం ఆవిష్కరించారు. సదాశివపేట పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో నూతన క్యాలెండర్‌ని బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ ముందుగా ఎస్సీ, ఎస్టీ తెలంగాణ రాష్ట్రం నాయకులకు, ఉపాధ్యాయుల అందరికి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్సీ, ఎస్టీ యూఎస్ అనేది నిరంతరం ఉపాధ్యాయుల సమస్యలను తీర్చే కోణంలో దూసుకెళ్తుందన్నారు. ఈ సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి పేరు పేరున రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చవాన్ సుభాన్ సింగ్ స్టేట్, జి.ఎస్, కుర్రి చంద్రశేఖర్ స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్, పెద్దాపురం దుర్గయ్య డిస్టిక్ ప్రెసిడెంట్, పల్లె శ్రీనివాస్ ముదిరాజ్ కంది విలేజ్, ఎల్గోయి ప్రభాకర్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్, పి.ఎం.ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.



వడ్డీలో పాత పంటల జాతర ప్రారంభం

నవతెలంగాణ-న్యాల్ కల్

డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మండలంలోని వడ్డీ గ్రామంలో 25 వ పాత పంటల జాతర బండ్ల ఊరేగింపుతో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసిఏఆర్ డైరెక్టర్ డా, షేక్ ఎన్ మీరా, ప్రముఖులు, అధికారులు, రైతు నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. వీరితోపాటు పద్మశ్రీ అవార్డు గ్రహీత ప్రముఖ నిపుణులు డా.ప్రసాద్ రావు, తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ రవికుమార్, రైతు స్వరాజ్ ప్రముఖ సామాజిక కార్యకర్త ఉషా సీతామాలక్ష్మి, ఈ కార్యక్రమంలో జహీరాబాద్ సిఐ జక్కుల హనుమంతు, చెరుకు శాస్త్రవేత్త ప్రొఫెసర్ డా.విజయ్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ రాంబాబు, ప్రముఖ బసంత్ పూర్ రైతు నాయకులు శ్రీనివాస్ రెడ్డిలు హాజరయ్యారు. పాత పంటల జాతర ఆటపాటలతో విత్తనాల ప్రతిష్ట చేసి ప్రారంభ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. పాత పంటల జాతర కార్యక్రమం ఉద్దేశించి ఐసిఏఆర్ డైరెక్టర్ ప్రముఖులు జహీరాబాద్ రూరల్ సీఐ హనుమంతు, రైతు నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ మెటల్ కుంట తిరుపతి రెడ్డి తదితరులు మాట్లాడారు. గత పూర్వికుల డిడిఎస్ పాత పంటలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ ఉత్సవాలను ప్రారంభించారన్నారు. చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజశేఖర్, డిడిఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ కుమార్, మహిళ రైతులు కమలమ్మ సూర్య కళ, శోభమ్మ, నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు. గురువారం శంశోల్లాపూర్, గుంజేటి, హూసేల్లి, రేజింతల్, గ్రామాల్లో డిడిఎస్ పాత పంటల జాతర ఊరేగింపు జరగనున్నట్లు డిడిఎస్ సంఘ ప్రతినిధులు తెలిపారు.



రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

నవతెలంగాణ- కోహిర్

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని కోహీర్ ఎస్ఐ గోపతి సతీష్ పేర్కొన్నారు. బుధవారం కోహీర్ మండలంలోని పారిశ్రామికవేత్త, కాంగ్రెస్ నాయకులు కె.ప్రసాద్ రెడ్డి, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేకంగా తయారు చేసిన వేగ నియంత్రణ డ్రమ్స్ పరికరాలను ఎస్సై అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగడానికి ప్రధాన కారణం అతివేగమేనని ఆయన పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే వాహనాల వేగా నియంత్రణ ఎంతో అవసరమన్నారు. ప్రమాదాల నివారణ కొరకు ప్రసాద్ రెడ్డి స్వచ్ఛందంగా వేగ నియంత్రణ పరికరాలు అందజేయడం పట్ల ప్రసాద్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం స్థానిక ప్రజలు ప్రసాద్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, జహీరాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ నాయకులు కె.ప్రసాద్ రెడ్డి,డీసీసీ ఉపాధ్యక్షుడు ముల్తానీ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామలింగారెడ్డి, మాజీ జడ్పీటీసీ రాందాస్,కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్, నాయకులు చంద్రప్ప, అలీమ్, దుర్గ ప్రసాద్, మైసయ్య, ఏక్బాల్, సంజీవ్‌రావు, సాగర్ తదితరులు పాల్గొన్నారు



వ్యర్థ రసాయన జలాల పారబోత

- ఘాటైన వాసనలతో జనాలకు వెత

నవతెలంగాణ జిన్నారం : గడ్డపోతారం గ్రామపంచాయతీ పరిధిలోని కిష్టయ్య పల్లి గ్రామ శివారులో కాజిపల్లికి వెళ్లే రహదారి సమీపంలో గల వ్యవసాయ భూములలో వ్యర్థ రసాయనాలు పారబోయడంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదురుకోవాల్సి వస్తుందని స్థానికులు వాపోతున్నారు. విచ్చలవిడిగా వివిధ రసాయనాల ను పారబోయడంతో వ్యవసాయ భూములు గడ్డి తదితరాలు మాడి మసైపోయాయని పలువురు స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు ఘాటైన వాసనలతో తాము పాడే అవస్థలు ఇన్ని అన్ని కావంటూ తీవ్ర మనోవేదన గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు కాలుష్య నియంత్రణకు సంబంధించి ఖచ్చితమైన చర్యలను చేపట్టేందుకు వెంటనే ఉపక్రమిం చాలని కోరారు .గుట్టుచప్పుడు కాకుండా విచ్చల విడి విడత రసాయన పదార్థాలను జలాలను పారబోసే పరిశ్రమలకు ముకుతాడు వేయాలంటూ కిష్టయ్య పల్లి తో పాటు గడ్డపోతారం గ్రామపంచాయతీ పరిసర గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ ప్రాంతంలో తరచుగా రసాయన జలాల పారబోత విచ్చలవిడిగా జరుగుతుందని, విష వాయువులను వదలడం పరిపాటిగా మారిందంటూ పలువురు స్థానికులు పరిశ్రమల కాలుష్యం తీరుపై అసహనం వ్యక్తం చేశారు. కాలుష్య నియంత్రణ మండలి అధికార విభాగం ప్రజాపక్షంగా స్పందించి పర్యావరణ పరిరక్షణకు ప్రజారోగ్య సంరక్షణకు కాలుష్యానికి తావులేని పరిస్థితులను కల్పించేందుకు తమ విద్యుక్త ధర్మంగా విధి నిర్వహణ బాధ్యతలను కొనసాగించాలని పలువురు విజ్ఞప్తి చేశారు. రసాయన పెడితే జలాల పారబోతకు కారణమైన పరిశ్రమలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని గడ్డపోతారం గ్రామపంచాయతీ పరిసర ప్రాంత ప్రజలు డిమాండ్ చేశారు.



ముక్క పక్కా ఉండాల్సిందే..!

- పండగైనా.. పబ్బమైన ముక్క తప్పనిసరి
- ఏటా పెరుగుతున్న మాంసం అమ్మకాలు
- ధరలు పెరుగుతున్న తగ్గని డిమాండ్
- పండగ పూట మటన్, చికెన్ షాపుల వద్ద కిక్కిరిసిన జనం



నవతెలంగాణ-ఝరాసంగం

పండగ ఏదైనా.. పబ్బం ఏదైనా ముక్క పక్కా ఉండాల్సిందే.. ముక్క లేనిదే గొంతు దిగడం లేదు. ప్రతి సంవత్సరం మండలంలో మాంసపు అమ్మకాలు సుమారు కోట్లల్లో జరుగుతున్న అనడంలో ఎలాంటి సంయమనం లేదు. ఆదివారం వచ్చిందంటే చాలు సుక్క ముక్క ఉండాల్సిందే. బుధవారం సంక్రాంతి పండుగ రోజు సందర్భంగా మటన్, చికెన్ షాప్ లన్ని జనాలతో కిక్కిరిసిపోయాయి. వరుసగా క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి పండుగలు రావడంతో మాంసానికి ఒకేసారి డిమాండ్ పెరిగిందని చెప్పవచ్చు. మండలంలో మేజర్ పంచాయతీలైన ఎల్గోయి, కుప్పానగర్, మాన్సూర్, జీర్లపల్లి, ఝరాసంగం గ్రామాలలో మాంసం విక్రయాలు జోరందుకున్నాయి. ప్రతి సంవత్సరం మాంసాపు ధరలు పెరుగుతున్నప్పటికీ దాని డిమాండ్ మాత్రం ఏమాత్రం తగ్గడం లేదు.

సంక్రాంతికి ఒక్కరోజే లక్షల్లో అమ్మకాలు..

మాంసం ప్రియులు మండలంలో ఎక్కువగా ఉండడంతో.. సంక్రాంతి పండుగ కు సుమారు 4 లక్షల వరకు మాంసం అమ్మకాలు జరిగాయని అంచనా. ఈ మధ్యకాలంలో వరుసగా క్రిస్మస్, న్యూ ఇయర్,సంక్రాంతి పర్వదినాలు రావడంతో మాంసము విక్రయాలు ఎక్కువగా జరిగాయని చెప్పవచ్చు. మండల కేంద్రంతోపాటు ఎల్గోయి, మాచ్నూర్, బర్దిపూర్గ్ గ్రామాలలో ప్రతివారం సంతలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగానే బుధవారం ఎల్గోయి గ్రామంలో పండగ సమయంలో సంత కలిసి రావడంతో ఒక్కరోజులోనే సుమారు 15 వరకు మేకలు, రెండు క్వింటాళ్ల లైవ్ చికెన్ బర్డ్స్ అమ్మకాలు జరిగాయని స్థానికులు చెబుతున్నారు. ప్రతి గ్రామ పంచాయతీలోనూ మాంసాన్ని విక్రయిస్తున్నట్లు సమాచారం. పండగ వస్తే మాంసపు విక్రయ వ్యాపారులకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. నేటి రోజుల్లో ముక్కతో ముడిపడే క్రిస్మస్,న్యూ ఇయర్, సంక్రాంతి, దసరా, బక్రీద్ వంటి వేడుకల్లో మాంసానికి ఈ మధ్యకాలంలో భలే డిమాండ్ పెరిగిందని చెప్పవచ్చు. ఇదే క్రమంలో ప్రతి పెండ్లి, పేరంటాల్లో సుక్క, ముక్క లేనిదే శుభకార్యాలు జరగడంలేదని తెలుస్తోంది. దీంతో మాంసానికి ఎంత క్రేజ్ పెరిగిందో మనం అర్థం చేసుకోవచ్చు.

ధరలు పెరుగుతున్నా.. డిమాండ్ తగ్గట్లే!

ప్రతి సంవత్సరం మార్కెట్లో ధరలు పెరుగుతున్న మాంసానికి డిమాండ్ మాత్రం తగ్గడం లేదని చెప్పాలి. మండల కేంద్రంలో మాంసం కిలో ధర 640/-, చికెన్ కిలో ధర (స్కిన్ లెస్) 220 పలుకుతోంది. సంక్రాంతి పండగ పూట నాటుకోడి పుంజు 800 నుండి 1000 వరకు ధర పెద్ద ఎత్తున ఉన్నప్పటికీ విక్రయాలు జరుగుతున్నాయి. అంటే నాటు కోళ్లకు డిమాండ్ ఏ విధంగా ఉందో మనం అర్థం చేసుకోవచ్చు. ఏది ఏమైనా పండగ ఏదైనా పబ్బం ఏదైనా మాంసం విక్రయాలకు బలే డిమాండ్ పెరిగిందనే చెప్పాలి.



నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

- మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-కల్హేర్

అనుదినం ప్రతిక్షణం ప్రజల గొంతై ప్రజల పక్షాన ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిల పనిచేస్తూ ముందుకు సాగుతున్న ఏకైక పత్రిక నవ తెలంగాణ తెలుగు దినపత్రిక అని నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు ఆయన కల్హేర్ మండలంలోని తన స్వగ్రామమైన ఖానాపూర్ కే గ్రామంలో ఉమ్మడి కల్హేర్ మండల నవ తెలంగాణ రిపోర్టర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో నవతెలంగాణ 2025వ నూతన కాలమానిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి మాట్లాడుతూ అనునిత్యం ప్రజల పక్షాన ప్రజల కొరకు పని చేస్తూ ముందుకు సాగుతున్న పత్రిక నవతెలంగాణ దినపత్రిక అన్నారు. ఎప్పటికప్పుడు ప్రజల గొంతుకై ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా ఉంటూ ప్రజలతో మమేకమై ఉన్నదన్నారు. ఉన్నట్టుగా నిజాయితీగా వాస్తవాలను ప్రచురించే ప్రచురణ చేసే పత్రిక నవ తెలంగాణ అన్నారు. నవతెలంగాణ పత్రిక ప్రజల పత్రిక అని అని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం వార్తల సేకరణలో చురుకుగా ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజలకు అధికారులకు తెలిసేలా వార్తలు రాస్తున్న రిపోర్టర్ ప్రవీణ్‌ను మాజీ ఎమ్మెల్యే అభినందించారు. తర్వాత రిపోర్టర్ ప్రవీణ్ మాజీ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, తాజా మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎస్.యాకోబ్ ,మాజీ సర్పంచులు ఎం.శ్రావణ్ కుమార్, గణపతి, ప్రముఖ రిపోర్టర్ ఎస్.ప్రవీణ్ ,బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శివరాంపల్లి రాజు, నాందేవ్ ,మోహన్ సాగర్, సివిల్ కాంట్రాక్టర్ ప్రశాంత్ సాగర్, గోసాయి పల్లి సర్పంచ్ తనయులు మహేందర్ గౌడ్, ప్రదీప్ కుమార్, కుద్దూస్ పటేల్, డాక్టర్ ప్రవీణ్, ఇంద్ర నగర్ ప్రకాష్ పాల్గొన్నారు.



వాలీబాల్ పోటీలు ప్రారంభించిన నాయకులు

నవతెలంగాణ-మనూర్ : మండలం కేంద్రం అయినా మనూర్‌లో దోసపల్లి బీరదార్ దత్తు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీలు బుధవారం డీసీసీ ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ శెట్కార్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసన్ని కలిగిస్తుందిని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి క్రీడలు నిర్వహించడం క్రీడాకారులకు ప్రోత్సాహం కల్పించడమేనన్నారు. క్రీడలు నిర్వహించడం పట్ల బీరదార్ దత్తుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దిగంబర్ రెడ్డి బ్రాహ్మనంద రెడ్డి ఖేడ్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సిద్దార్థ్ రెడ్డి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ పాటిల్ మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకాష్ రావ్ నాయకులు ఈశ్వారప్ప విష్ణు వర్ధన్ రెడ్డి ఎస్సై శంకరయ్య వివిధ గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కొల్చారం

క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం కొల్చారం మండలం పైతర గ్రామంలో గత ఐదు రోజులుగా జరిగిన క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 పోటీల్లో విన్నర్ జట్టుకు రూ. 20 వేలు, రన్నర్ జట్టుకు రూ. 10 వేలు నగదు తోపాటు ట్రోఫీలను ఎమ్మెల్యే అందజేశారు. గ్రౌండ్ స్పాన్సర్‌గా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సోమన్నగారి రవీందర్ రెడ్డి, ప్రైజ్ మనీ విన్నర్ కు రూ. 20వేలు, రన్నర్ కు రూ.10వేలతోపాటు ట్రోఫీల స్పాన్సర్‌గా బీఆర్ఎస్ యువ నాయకుడు యాబన్నగారి రవితేజ రెడ్డి అందజేశారు. అలాగే విన్నర్ టీం స్పాన్సర్ గా శ్రీనివాస్ రెడ్డి, రన్నర్ టీం స్పాన్సర్ గా మాజీ సర్పంచ్ వెల్మకన్నె సంతోష ఎల్లేశం, 11 స్టార్ టీం స్పాన్సర్ గా మాజీ ఎంపీటీసీ అరట్ల ఆదం, గల్లీ క్రికెటర్స్ టీం స్పాన్సర్‌గా సమరసింహారెడ్డి, బ్యాట్స్ స్పాన్సర్స్‌గా కుమ్మరి సత్యం, మహేశ్వర్ రెడ్డి, బాల్స్ స్పాన్సర్‌గా జంగం రాజు, వాటర్ స్పాన్సర్‌గా కుమ్మరి శివకుమార్‌లు సహకారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడలను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గౌరీ శంకర్, మాజీ జెడ్పిటిసి సభ్యులు ముత్యంగారి సంతోష్ కుమార్, మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, డిసిఎంఎస్ వైస్ చైర్మన్ అరిగె రమేష్ కుమార్, మాజీ సి డి సి చైర్మన్ నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరి చేయాలి

నవతెలంగాణ-పాపన్నపేట

కుర్తివాడ హనుమాన్ మందిర్ నుంచి దేవునిపల్లి (ఎంచె) వరకు రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరి చేయాలని మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి కోరారు. బుధవారం ఆయన స్థానిక రైతులతో కలసి ఎంచె రోడ్డును పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2005లో తాను ఎమ్మెల్యేగా ఉన్నపుడు అప్పటి రైతుల విజ్ఞప్తి మేరకు సుమారు 900 ఎకరాల పొలాలకు ఉపయోగ పడే రోడ్డు మంజూరి చేయించా నన్నారు. ప్రస్తుతం ఆ రోడ్డంతా శిథిలావస్థకు చేరుకుందన్నారు. ప్రస్తుతం ఆ రోడ్డుపై ట్రాక్టర్లు, ద్విచక్రవాహనాలు నడవడం కష్టంగా మారిందన్నారు. అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరి చేయాలని కోరారు. ఆయన వెంట రైతులు అంబీర్ మోహన్, కమ్మరి బ్రహ్మం, మన్నె వెంకటేశం, నంగన్నగారి సిద్ధిరెడ్డి తదితరులు

పోతులబోగూడలో మాజీ జెడ్పీటీసీ ఆర్థికసాయం

- రూ.10 వేల ఆర్థిక సాయం

నవతెలంగాణ-శివ్వంపేట :



మండలంలో ప్రతి బాధిత కుటుంబానికి సాయమందించే జిల్లా ఆర్థిక, ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు, శివ్వంపేట మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త మండలంలోని పోతులబోగూడలో ఇటీవలే మరణించిన చాకలి బాబు కుటుంబాన్ని బుధవారం పరామర్శించి, తనవంతు సహాయంగా తన స్వంతంగా రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించి, బాధిత కుటుంబానికి బాసటగా నిలిచారు. ఈ సందర్భంగా మహేష్ గుప్త మాట్లాడుతూ మండలంలో ఎవ్వరికిగాని ఎలాంటి ఆపద వచ్చినా తప్పకుండ ఆదుకుంటానన్నారు. అడిగిన వెంటనే కాదనకుండా స్వంతంగా ఆర్థిక సహకారం అందించిన పబ్బ మహేష్ గుప్తకు గ్రామస్తుల తరుపున బీఆర్ఎస్ నాయకులు పత్రాల ప్రశాంత్ గౌడ్, డైరెక్టర్ పత్రాల పెంటాగౌడ్ లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు నాగరాజు గౌడ్, నర్సిములు, శ్రీకాంత్ గౌడ్, చాకలి రవి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-చేగుంట



చేగుంట పట్టణ కేంద్రానికి చెందిన కీర్తిశేషులు డ్రైవర్ గురువేశం కూతురు రాజమణి ప్రమాదవశాత్తు మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ అయిత పరంజ్యోతి బుధవారం బాధిత కుటుంబానికి అంత్యక్రియల కోసం రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మ్యాకల రవికుమార్, ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు చింతల సిద్ధిరాములు, నాయకులు మ్యాకల శ్రీనివాస్, మ్యాకల నాగులు, తలకొక్కుల అశోక్, తుమ్మల వెంకటేష్, చిన్న డిష్ రాజు, బిక్షపతి, తిరుపతి, వెంకటేష్, సాలిపేట పోషాద్రి, భూములు, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో శక్తిపీఠం మరింత అభివృద్ధి చేస్తాం

- అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ.

నవతెలంగాణ-శివ్వంపేట



తనను నమ్మిన భక్తుల ప్రతిబంధకాలను తొలగించే శ్రీబగలాముఖీ అమ్మవారి అనుగ్రహంతోనే దాతల సహకారంతో శివ్వంపేట బగలాముఖీ శక్తిపీఠంను మరింత అభివృద్ధి చేస్తామని అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ, స్థలదాతలు పబ్బ మహేష్ గుప్త అన్నారు. శక్తిపీఠం ప్రాంగణంలో దాతల సహకారంతో నిర్మించతలపెట్టిన యాగశాల నిర్మాణం, సీసీ రోడ్డు పనులకు బుధవారం భూమిపూజ చేశారు. ఈసందర్భంగా వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ అత్యంత శక్తిపీఠాలలో ఒకటైన బగలాముఖీ శక్తిపీఠంలో అమ్మవారి దర్శన భాగ్యం పొందిన ప్రతి భక్తునికి అమ్మవారి అనుగ్రహంతో ప్రతి సంకల్పం నెరవేరి, అడగకుండానే శక్తిపీఠం అభివృద్ధికి అమ్మవారి ఆశీస్సులతో విరాళాలు అందించడం జరుగుతోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శాస్త్రుల పురుషోత్తం శర్మ, పత్రాల శ్రీనివాస్ గౌడ్, అడ్మినిస్ట్రేటర్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్, శక్తిపీఠం శిల్పి బాలసుబ్రమణ్యం, వంజరి కొండల్, బాసంపల్లి పోచగౌడ్,రాజీపేట వెంకటేష్,బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, పంబళ్ల సంతోష్, ప్రధాన అర్చకులు కమేలేష్ పండిత్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి ఆభరణాల ఊరేగింపు

నవతెలంగాణ-సదాశివపేట



మకర సంక్రాంతిని పురస్కరించుకొని మంగళవారం సదాశివపేటలో అయ్యప్ప స్వామి ఆభరణాలను భక్తులు వైభవంగా ఉరేగింపు నిర్వహించారు. స్థానిక సంగమేశ్వర మందిరం నుంచి ప్రారంభమైన అయ్యప్ప స్వామి ఆభరణాల ఊరేగింపు పట్టణ పురవీధుల గుండా అయ్యప్ప మందిరం వరకు సాగింది. 108 రోజులు దీక్ష నిర్వహించిన స్వాములు, స్వామివారి ఆభరణాలను తలపై ముందుకు సాగగా, కళాకారుల కోలాటం, అయ్యప్ప దీక్షదారుల శరణు ఘోష చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. ఆభరణాల ఊరేగింపు అనంతరం అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహించి స్వర్ణభరణాలు అలంకరించారు. ఆభరణాల ఊరేగింపుల ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి లు పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సీఐ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు,మహిళలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-మనోహరాబాద్

ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక తాగుడుకు బానిసైన వ్యక్తిం జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని లింగారెడ్డిపేట గ్రామంలో జరిగింది. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేట గ్రామానికి చెందిన గుర్రం శ్రీనివాస్ (38) కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునే వాడు. కాగా ఆర్థిక ఇబ్బందులతో తాగుడుకు బానిసైన శ్రీనివాస్ ప్రతి రోజు తాగి వచ్చి భ్యాతో గొడవకు దిగేవాడని తెలిపారు. గత మూడు రోజుల క్రితం మద్యం తాగి వచ్చి భార్యను బూతుమాటలు తిడుతూ గొడవ పడడంతో భార్య తన పుట్టింటికి వెళ్లిపోయినట్టు తెలిపారు. కాగా మంగళవారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో తమ్ముడు శ్రీకాంత్ చూస్తుండగానే ఇంట్లోకి వెళ్లినట్టు తెలిపారు. తరువాత సాయంత్రం 4 గంటల ప్రాంతంలో శ్రీనివాస్‌ను భోజనం చేయడానికి పిలవడానికి వెళ్లగా లోపలి నుంచి లొల్లెం పట్టింఉందని తెలిపారు. ఎంత పిలిచినా పలకకపోవడంతో కిటికిలోంచి చూడగా ఫ్యాన్‌కు ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడన్నారు. తులపుతు బద్దలుకొట్టి వెళ్లి కిందకు దించి చూడగా అప్పటికే మరణించినట్టు గురించారన్నారు. ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక తాగుడుకు బానిసై జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరులేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడినట్టు భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని శవాన్ని తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్టు మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్‌గౌడ్ తెలిపారు.

రామప్ప ఆలయంలో నర్సారెడ్డి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-తూప్రాన్



మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇస్లాంపూర్ గ్రామంలోని స్వయంభు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డిసిసి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నర్సారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆత్రేయ శర్మ ఆధ్వర్యంలో శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర సందర్భంగా వివిధ పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మకర సంక్రాంతి పండగ సందర్భంగా పలువురు ప్రముఖులు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పెద్దలు గంగుమళ్ల ఎలక్షన్ రెడ్డి,తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ప్రముఖులను ఆలయ మర్యాదలతో గౌరవించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ,వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,తూప్రాన్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లెర్ల రవీంద్ర గుప్తా,కౌన్సిలర్లు జిన్నా భగవాన్ రెడ్డి, ఇస్లాంపూర్ మాజీ సర్పంచి సుకన్య రమేష్, ఆలయ కమిటీ బాధ్యులు సురేందర్ రెడ్డి,సంతోష్ రెడ్డి, తిరుపతిరెడ్డి,దుర్గారెడ్డి, భాస్కర్,మధు, ఆలయ పూజారులు ఆత్రేయ శర్మ, ఇస్లాంపూర్ గ్రామ యువకులు తదితరులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందించాలి

- కలెక్టర్ రాహుల్ రాజు



నవతెలంగాణ-మెదక్

ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోగా లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, మెదక్ ఆర్డిఓ రమాదేవి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి, డిపిఓ యాదయ్య, జిల్లా వ్యవసాయ అధికారి వినయ్, హౌసింగ్ పీడీ మాణిక్యంతో కలిసి ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లా, మండల స్థాయి అధికారులందరూ నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. గ్రామ సభలను పక్కాగా నిర్వహించాలని, ఈ నెల 16(రేపటి) నుంచి 20 వరకు చేపట్టే క్షేత్రస్థాయి సర్వేలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలన్నారు. అలాగే 16 నుంచి 20 వరకు లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులన్నీ క్రోడీకరించుకోవడంతో పాటు గ్రామాల మ్యాపులను పరిశీలించాలన్నారు. ఈ యోగ్యం కాని భూముల జాబితాను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా రూపొందించాలని, ఈ జాబితాను గ్రామ సభల్లో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, చర్చించిన తర్వాతనే వెల్లడించాలని తెలిపారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియలో భాగంగా ఉపాధి హామీ కూలీ గుర్తింపు కార్డును, ఆధార్ కార్డుతో లింక్ చేయాలని, లేని వాటిని నవీకరించాలన్నారు. కొత్త రేషన్ కార్డులు కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు) పథకంలో భాగంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. అదే విధంగా గ్రామ సభల నిర్వహణకు యాక్షన్ ప్లాన్ ను తయారు చేయాలని, గ్రామ సభలకు ఆర్ఐ, ఏఈఓ, పంచాయతీ కార్యదర్శి బృందంగా ఏర్పడాలని, వార్డు సభలకు వార్డు అధికారి, డిప్యూటీ తహసీల్దార్, ఏఈ బృందంగా ఉండాలన్నారు. ఈ ప్రక్రియకు సరిపడా కంప్యూటర్ లను ఏర్పాటు చేయాలని, డేటా ఎంట్రీ ఆపరేటర్ లను అందుబాటులోకి తీసుకోవాలని, ప్రతి క్లస్టర్ వారీగా ఒక సిస్టమ్ ఉండాలన్నారు. అలాగే ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రతులను, గ్రామ సభల తీర్మాన ప్రతులను సురక్షితంగా, ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఈ సమీక్షలో జిల్లాలోని, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, మునిసిపల్ ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎంఏఓలు, డిప్యూటీ తహసీల్దార్ లు, ఆర్ఐలు, ఏఈఓలు, సర్వేయర్‌లు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

కాముని గోనయ్య సేవలు మరువలేనివి

- జిల్లా గ్రంధాలయ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి



నవతెలంగాణ-శివ్వంపేట

తాను పుట్టిపెరిగిన ప్రాంతం అన్నివిధాలా అభివృద్ధి చెందాలని ప్రతి నిత్యం పరితపించిన ప్రజా నాయకులు స్వర్గీయ కాముని గోనయ్య సేవలు ఎంతో గొప్పవని జిల్లా గ్రంథాలయ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి అన్నారు. గోనయ్య మూడో వర్ధంతి సందర్భంగా మంగళవారం గోమారంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుహాసిని రెడ్డి మాట్లాడుతూ దివంగత కమ్యూనిస్ట్ ఎమ్మెల్యే కామ్రేడ్ చిలుముల విఠల్ రెడ్డితో తనకున్న సాన్నిహిత్యంతో గోమారం గ్రామ అభివృద్ధికి పాటుపడుతూనే, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుతో శబాష్ గోనయ్య అని అనిపించుకున్నారన్నారు. గోమారం గ్రామానికి జీడిమెట్ల, మేడ్చల్ డిపోల నుంచి బస్సు సౌకర్యం, మనోహరాబాద్ వద్ద ఎక్స్ ప్రెస్ రైళ్లను ఆపాలని ఎంతగానో కృషి చేశారని ఆమె గుర్తు చేశారు. గోనయ్య ఆశయసాధనకు మనమంతా కృషి చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో చిలిపిచేడ్ మాజీ జెడ్పీటీసీ శేషసాయి రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, ఆరేకటికె సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోగికార్ సుధాకర్, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త,షేక్ పేట గంగపుత్ర సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ కాముని శ్రీనివాస్, కాముని బాలకృష్ణ, కాముని అనిల్, వంజరి గౌరీశంకర్, మాజీ కో ఆప్షన్ మెంబర్ దావుద్, గంగిరెడ్డి వీరారెడ్డి, కుమ్మరి ఆంజనేయులు, వేణుగోపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

పసుపు బోర్డు ఏర్పాటు చేయడం హర్షనీయం

నవతెలంగాణ-నిజాంపేట



ఉమ్మడి నిజాంబాద్ జిల్లాకు పసుపు బోర్డు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని మెదక్ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్ అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2019 లో ధర్మపురి అరవింద్ ఎంపీ ఎలక్షన్లో భాగంగా పసుపు బోర్డు నిజాంబాద్ జిల్లాకు ఏర్పాటు చేస్తానని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగిందని, దానికి అనుగుణంగా 2023 అక్టోబర్ 1 మహబూబ్ నగర్ బహిరంగ సభలో నరేంద్ర మోడీ తెలంగాణకు జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారని గుర్తు చేశారు. మాట ప్రకారం ఉమ్మడి నిజాంబాద్ జిల్లాకు జాతీయ పసుపు బోర్డును కేటాయిస్తూ గెజిట్ విడుదల చేయడం జరిగిందన్నారు. సంక్రాంతి రోజున జాతీయ పసుపు బోర్డు చైర్మన్ గా పల్లె గంగారెడ్డిని నియమిస్తూ కేంద్ర ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. పసుపు బోర్డును ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చ తరఫున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్ బిజెపి రాష్ట్ర నాయకులు వెలుముల సిద్ధరాములు, వెల్మల రమేష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పనిచేయాలి

మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్‌గౌడ్

నవతెలంగాణ-మనోహరాబాద్

ప్రజలలో సమన్వయంతో పాటు వారి సమస్యలపై ఎప్పటికప్పుడు ఉద్యమిస్తూ పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త పనిచేయాలని భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షులు వెంకటేస్‌గౌడ్ సూచించారు. బుదవారం మనోహరాబాద్ మండల పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ప్రజా సమస్యల పరిష్కారానికి కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని హామీలపై ప్రజలతో కలిసి ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు నరెందర్‌చారి, మాజీ సర్పంచ్ ఐలయ్యయాదవ్, సీనియర్ నాయకులు పురం మహేష్‌ముదిరాజ్, ప్రభాకర్‌గౌడ్, నర్సింలు, అంజనేయులు, వేణుగోపాల్‌రెడ్డి, కొత్తురు మల్లేష్, సత్యనారాయణ, కృష్ణ, భూపాల్‌రెడ్డి, బీజేవైఎం నాయకులు కుమ్మరి నాగరాజు, విజయ్, ప్రణయ్, కిరణ్, శివరాం, సురేష్, శేఖర్‌గౌడ్, పరుశురాం, ఆనంద్, బాలక్రిష్ణ, రాజు, గిరిష్ తదితరులు పాల్గొన్నారు



పల్లెపల్లెన నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

- పొతాన్ పల్లి గ్రామంలో నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన నాయకులు



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని పోతాన్ పల్లి గ్రామంలో నవతెలంగాణ క్యాలెండర్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నవతెలంగాణ తూప్రాన్ రిపోర్టర్ బాలసాయి హరిప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకుల సమక్షంలో పల్లెపల్లెనా నవతెలంగాణ దినపత్రిక అంటూ 2025 క్యాలెండర్ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. నేటి సమాజంలో నిజాలను నిక్కచ్చిగా ప్రజల ముందుకు వార్తల రూపంలో తీసుకొస్తున్న దినపత్రిక నవతెలంగాణ అని పలువురు నాయకులు కొనియాడారు. రాజకీయ పార్టీలకు తొత్తులుగా వార్తలు వ్రాయకుండా, ప్రజల సమస్యల్నే ప్రధాన కర్తవ్యంగా భావించే దినపత్రిక నవతెలంగాణ అని పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనాలను గుర్తించి వార్తలను ప్రజల ముందుకు తీసుకువచ్చే పత్రిక నవతెలంగాణ అని తెలిపారు. అక్రమార్కుల, దోపిడీదారుల గుండెల్లో గుబులు పుట్టించే పత్రిక నవతెలంగాణ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతాన్ పల్లి మాజీ సర్పంచి సంతోష సిద్దిరెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కవ్వం మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ లు గోకని జగన్ గౌడ్,కారింగుల రాంరెడ్డి, మాజీ టెలికాం బోర్డు సభ్యులు తీగుళ్ల వేణుగోపాల్ శర్మ,మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ అలీ, అడవి చైర్మన్ కారింగుల అంజిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్ల మధుసూదన్ రెడ్డి,బలిజ భూమలింగం,చంద్రశేఖర్ రెడ్డి,జోడు సురేష్, జనార్ధన్ రెడ్డి,దేవి శ్రీధర్, నరేందర్ రెడ్డి,రామకృష్ణ, వినోద్ రెడ్డి,గూళ్ళ శ్రీనివాస్, దేవదాసు, నాగరాజు, రాజయ్య, పాల్గొన్నారు.



కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

- జిల్లా గ్రామపంచాయతీ కార్మిక సంఘం కార్యదర్శి ఆసిఫ్



నవతెలంగాణ-మనోహరాబాద్

రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గ్రామ పంచాయతీ కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ పేర్కొన్నా రు. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గ్రామపంయతీ కార్మికుడు రాజును ఆయన పరామర్శించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పెద్ద శంకరంపేట మండలం కోలపల్లి గ్రామపంచాయతీ కార్మికుడు మంగళవారం సాయంత్రం కిరాణ షాపు నుంచి ఇంటికి పోతున్న సమయంలో వెనక నుంచి వచ్చిన బైక్ ఢీకొట్టినట్టు తెలిపారు. దాంతో కార్మికుడు రాజుకు దవడ భాగంతో పాటు కాలు విరిగిపోయిందన్నారు. దాంతో కార్మికుడు రాజును హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్సకై తరలించగా అక్కడ చికిత్స జరుగుతున్నట్టు తెలిపారు. కార్మికుడు రాజును అజాగ్రత్తగా వేగంగా వచ్చి ఢీకొట్టిన బైక్ యజమానిపై చర్యలు తీసుకుని కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలని ఆసిఫ్ పేర్కొన్నారు. అలాగే కార్మికుడి ఆరోగ్యం బాగుపడేవరకు ప్రభుత్వమే వైద్య ఖర్చులను భరించాలని అలాగే కార్మికుడికి ప్రతి నెల వేతనాన్ని చెల్లించాలని ఆసిఫ్ డిమాండ్ చేశారు.

శ్రీనివాస్ రెడ్డిపై దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

- ఎమ్మార్పీఎస్ గరుగుల శ్రీనివాస్

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ చిన్నపైడి శ్రీనివాస్ రెడ్డిపై చల్మెడ గ్రామానికి చెందిన బొమ్మన నారాయణ నిజాంపేట పెట్రోల్ బంకు వద్ద దాడి చేయడం సరైన పద్ధతి కాదని మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్ అన్నారు. నిజాంపేట మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ దాడి చేసిన వ్యక్తిపై క్రిమినల్ చర్యలు తీసుకొని రిమాండ్ చేయాలని ఎమ్మార్పీఎస్ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. మాజీ సర్పంచులకే రక్షణ లేనప్పుడు సామాన్యుల గతి ఎట్లా? అని ప్రశ్నించారు. ఈ విషయంపై ఏఎస్ఐ జైపాల్ రెడ్డిని వివరణ కోరగా దాడి చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కేసు నమోదు చేయడం జరిగిందని మెడికల్ రిపోర్టు వచ్చిన తర్వాత వెంటనే రిమాండ్ చేస్తామన్నారు.

మండల వ్యాప్తంగా ఘనంగా సంక్రాంతి వేడుకలు













నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం

సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలకు అనూహ్య స్పందన లభించింది. బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని వైయస్సార్ కాలనీకి చెందిన సిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు మంగళవారం మకర సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని అందమైన రంగవల్లులు వేశారు. ముగ్గుల పోటీల్లో అందమైన ముగ్గులు వేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన మహిళలకు వి.వి.ఆర్ ఫౌండేషన్ తరపున వి.ప్రత్యూష-ప్రవీణ్ రెడ్డి ముఖ్య అతిథి'గా పాల్గొని బహుమతులు అందజేశారు. మరో 100 మంది మహిళలకు గిఫ్టుల రూపంలో ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మహిళా నాయకురాలు ప్రత్యూష-ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వాకిట్లో కలర్ ఫుల్ రంగవల్లులను తీర్చిదిద్దిన మహిళలకు, యువతులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ కుటుంబ సభ్యులతో సంతోషంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న ప్రతి ఒక్కరినీ అభినందించారు. ప్రతి సంవత్సరం పోటీలను నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో లత, రమ, రిషిత, పార్వతి, మంగ, స్వాతి, కవిత, సుజాత, నికిత, జెన, అనసూయ, చక్రపాణి, శ్రీను, కె.నర్సింహులు, డి.నర్సింహు లు, భాస్కర్ రెడ్డి, జగన్, నవీన్, కాలనీ మహిళలు, లిసిద్ధి వినాయక కమిటీ సభ్యులులి, యువతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని అన్ని గ్రామాలలో మంగళవారం సంక్రాంతి పర్వదిన వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. మహిళలు తమ ఇండ్ల ముందు కల్లాపి, చల్లి రంగు రంగుల ముగ్గులను వేసి, అందులో గోబ్బెమ్మలను పెట్టి, అందులో నవధాన్యలను ఉంచి, కుటుంబ సభ్యులతో కలిసి గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా గూడూరు గ్రామంలో మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మీ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ సహకారంతో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు సర్పంచ్ స్వరాజ్యలక్ష్మీ స్వంతంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి బహుమతులను అందజేశారు. దంతాన్ పల్లి గ్రామంలో పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి, సహకారంతో క్రికెట్ పోటీలను నిర్వహించగా గెలుపొందిన విజేతలకు వెంకట్రాంరెడ్డి నగదు బహుమతులను అందజేశారు.

నవతెలంగాణ -పాపన్నపేట

పాపన్నపేట మండలంలో మూడు రోజుల పాటు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం భోగి, మంగళవారం సంక్రాంతి,బుధవారం కనుమ వేడుకలు నిర్వహించారు. లక్ష్మీనగర్లో గ్రామ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. వివిధ రకాల పోటీలు ఏర్పాటు చేశారు. అన్ని గ్రామాల్లో తెల్లవారు జామునే రంగు రంగుల ముగ్గులు వేసి, గాలి పటాలు ఎగుర వేశారు.

నవతెలంగాణ-మనోహరాబాద్

మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజెందర్‌కు మనోహరాబాద్ మండల బీజేపి నాయకులు సంక్రాంతి శుభాకాంక్షలను తెలిపారు. రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు, కాళ్ళాకల్ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ ఆద్వర్యంలో నాయకులు ఎంపీ ఈటెల రాజెందర్‌కు శాలువాతో సన్మానించి ఆయనకు సంక్రాంతి శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వెల్ అసెంబ్లీ కన్వీనర్ సాయిబాబాగౌడ్, సీనియర్ నాయకులు పురం మహేష్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ ఐలయ్యయాదవ్, బీజేవైఎం నాయకులు కుమ్మరినాగరాజు, నేతికుంట శివరాం, కిరణ్, సురేష్, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మనోహరాబాద్

సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో జరుపుకోవాలని దండుపల్లి సర్పంచ్ పంజా లక్ష్మి తనయుడు సీనియర్ నాయకులు పంజా భిక్షపతి సూచించారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని మండలంలోని దండుపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గల పోటీల్లో గ్రామంలోని మహిళలు, బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ఐదుగురికి బహుమతులను అందజేయడంతో పాటు ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఐదువందల రూపాయల నగదు బహుమతులను అందజేసి వారిని ఉత్సాహపరిచారు. అలాగే గ్రామంలో పారిశుద్యంతో పాటు ప్రతి ఒక్కరికి ఆరోగ్యాన్ని పంచే పారిశుద్య కార్మికులతో పాటు అంగన్‌వాడి ఆయా, మహిళా సంఘం సీఏతో పాటు అందరిని శాలువాలతో సన్మానించి వారికి పదకొండు వందల రూపాయల నగదు బహుతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకోవాలని నాయకులు పంజా భిక్షపతి కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో మహిళలు, ప్రజలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కొత్త ఆహార భద్రత కార్డుల జారీ విధివిధానాలపై సూచనలు

-మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్



నవతెలంగాణ-సిద్దిపేట

కొత్త ఆహార భద్రత కార్డుల జారీ సంబంధించిన విధివిధానాలు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపిక రీవెరిఫికేషన్ చేయు విధానం గురించి తమ సిబ్బందికి పలు సూచనలు ఇచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ తెలిపారు. బుధవారం కమిషనర్ వార్డు ఆఫీసర్, మెప్మా సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా సహాయం ఎకరాకు రూ.12వేలు పెంచబడిందని, భూభారతి పోర్టల్‌లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా పట్టాదారులకు రైతు భరోసా సహాయం అందించడం జరుగుతుందని, తెలిపారు. సర్వే ఆధారంగా ఆన్లైన్ డేటా ప్రకారం రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితా క్షేత్రస్థాయి పరిశీల కోసం పంపబడతాయని, ముసాయిదా జాబితాను వార్డు సభలో ప్రదర్శించి, వార్డు సభల ద్వారా ఆమోదించిన లబ్ధిదారుల అర్హత జాబితాను ఆ యొక్కశాఖకి పంపబడతాయన్నారు. అర్హత కలిగిన వ్యక్తి ఒకే ఒక ఆహార భద్రత కార్డులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆహార భద్రత కార్డులో సభ్యుల చేర్పులు, తొలగింపులు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల రివెరిఫికేషన్ ప్రక్రియను వివరించారు.

ఎమ్మెల్యేను మద్దతు కోరిన టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేటలోని హరిత హోటల్ వద్ద కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌ను కరీంనగర్ నియోజకవర్గ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి జగ్గు మల్లారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. త్వరలో జరిగే టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో తాను అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని హరీష్‌ను మద్దతు కోరారు. దీనికి సానుకూలంగా స్పందిస్తూ, మద్దతు తెలుపుతూ, విజయం సాధించాలని అభినందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు జితేందర్, స్వామి, మనోహర్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ సదస్సులో సిద్దిపేట యువతి



నవతెలంగాణ-సిద్దిపేట

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు పట్టణంలో నాలుగు రోజుల పాటు జరిగిన ఇంటర్నేషనల్ సౌత్ ఏషియన్ పీస్ కాన్ఫరెన్స్ లో పాల్గొన టానికి సిద్దిపేట పట్టణానికి చెందిన మూర్తి శ్రీహితా రెడ్డి అవకాశం లభించింది. తెలంగాణ రాష్ట్ర ప్రాముఖ్యత చాటుతూ ప్రసంగంతో పాటు, తెలంగాణ రాష్ట్రం తరఫున 19 మంది యువతీ యువకులు కలిసి తెలంగాణ సాంస్కృతిక కార్యక్రమాలను, మన కళా నైపుణ్యాలను ప్రదర్శించినందుకు నేషనల్ యూత్ ప్రాజెక్ట్ సౌత్ రీజినల్ కోఆర్డినేటర్ కన్నె యాదవ రాజు చేతుల మీదుగా వివేకానంద జయంతి వేడుకల్లో భాగంగా ప్రశంసలు అందుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో కబడ్డీ క్రీడాకారుడు మృతి


ఫైల్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రోడ్డు ప్రమాదంలో కబడ్డీ క్రీడాకారుడు మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి హుస్నాబాద్ పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అక్కన్నపేట మండలంలోని చౌటపల్లి గ్రామానికి చెందిన పులికాశి సంపత్ (47) మృతి చెందాడు. హుస్నాబాద్ కు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో హుస్నాబాద్ ఏనేవద్ద గుర్తుతెలియని వ్యక్తి లిఫ్ట్ కోసం రోడ్డుపై నిలుచుని అకస్మాత్తుగా బైకు ఎదురుగా వచ్చాడు. దీంతో అదుపుతప్పి రోడ్డుపై పడ్డాడు. గమనించిన స్థానికులు హుటాహుటిన హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే సంపత్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. భార్య నిర్మల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించారు. మృతునికి కుమారుడు సాయి ఉన్నారు.

నేటి నుంచి నూతన రేషన్ కార్డుల సర్వే



నవతెలంగాణ-గజ్వేల్

నేటి నుంచి నూతన రేషన్ కార్డుల సర్వేను నిర్వహిస్తున్నామని మున్సిపాల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య తెలిపారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అధికార సిబ్బందితో సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటికి వచ్చే మున్సిపల్ సిబ్బందికి సహకారం అందించాలని కోరారు. ప్రతి ఇంటిలో రేషన్ కార్డు ఉందా లేదా ఉంటే ఎంతమంది ఉన్నారు. కొత్తగా రేషన్ కార్డు ఎవరికి కావాలి అనే అంశాన్ని పరిశీలన చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేనేజర్, సానిటరీ ఇన్స్పెక్టర్, సర్వే చేసే సిబ్బందికి సహకరించాలని కోరారు.

అనుమానాస్పదంగా నాటు కోళ్లు మృత్యువాత



నవతెలంగాణ-దుబ్బాక

అనుమానాస్పద స్థితిలో 30 నాటు కోళ్లు మృత్యువాత చెందిన ఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపల్ పరిధిలోని దుంపలపల్లి 5వ వార్డులో మంగళవారం జరిగింది. బాధితుడు తోగుట బాల్ నర్సయ్య తెలిపిన వివరాలు..బాల్ నర్సయ్య తన వ్యవసాయ పొలం వద్ద ఓ షెడ్డులో 40 నాటుకోళ్లను పెంచుతున్నాడు. మంగళవారం ఉదయం కోళ్ల షెడ్డు వద్దకు వెళ్లగా.. 30 నాటు కోళ్లను గుర్తు తెలియని దుండగులు హతమార్చి, మరికొన్నింటిని అపహరించారని బాధిత రైతు తెలిపారు. సుమారు రూ.50 వేల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం తనని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాగా ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ వీ.గంగరాజు తెలిపారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ఇరువర్గాల మధ్య వాగ్వివాదం



నవతెలంగాణ-గజ్వేల్

మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్న సాగర్‌లో గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మల్లన్న సాగర్ నిర్వాసితులను నివాసం కోసం కేటాయించింది. ఇండ్లు ప్యాకేజీ ఇచ్చిన తర్వాత ఖాళీ చేయాలని ప్రభుత్వం అప్పుడు ఆదేశించింది. ప్రస్తుతం పల్లె పహాడ్ గ్రామస్తులు ఉంటున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను గజ్వేల్‌లో పేదలకు లాటరీ ద్వారా కేటాయించారు. అయితే బుధవారం స్థానిక లబ్ధిదారులు పల్లెపహాడ్ గ్రామస్తులు ఉంటున్న ఇండ్ల వద్దకు వెళ్లి ఖాళీ చేయాలని కోరారు. తమకు ప్యాకేజీ పూర్తి స్థాయిలో రాలేదని వచ్చిన తర్వాత ఖాళీ చేస్తామని చెప్పారు. దీంతో నిర్వాసితులకు, లాటరీ పద్ధతిలో ఇండ్లు దక్కించుకున్న వారికి వివాదం జరిగింది. తరచుగా వివాదాలు జరుగుతున్న స్థానిక అధికారులు ఇంకా ఈ పంచాయతీని తీర్చలేక పోతున్నారు.

మహిళ అదృశ్యం



నవతెలంగాణ-రాయపోల్

మహిళ అదృశ్యమైన సంఘటన రాయపోల్ మండలం గొల్లపల్లి మధిర గ్రామమైన ఉదయ్‌పూర్ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు..గ్రామానికి చెందిన సొక్కం సుజాత-చంద్రం దంపతులు గత పదేండ్ల క్రితమే మేడ్చల్ వలస వెళ్లి అక్కడే పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల సొంత గ్రామానికి వచ్చి ఇక్కడ వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. ఇలా ఉండగా ఈనెల 9 తేదీన సొక్కం సుజాత ఆచూకీ కనిపించడం లేదు. అప్పటి నుంచి అంతట వెతికినప్పటికీ సుజాత ఆచూకీ లభించలేదు. చివరికి సుజాత భర్త చంద్రం బుధవారం రాయపోల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. చంద్రం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఏఎస్ఐ దేవయ్య తెలిపారు. అలాగే ఎవరికైనా సుజాత ఆచూకీ లభిస్తే రాయపోల్ పోలీస్ స్టేషన్ కి కానీ వారి కుటుంబ సభ్యులకు కానీ తెలియజేయాలన్నారు.

మాయవతి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద బీఎస్పీ మండలాధ్యక్షుడు సావనపల్లి రాజు అధ్వర్యంలో బీఎస్పీ జాతీయ నాయ కురాలు కుమారి మాయవతి జన్మదిన వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. మానకొండూరు నియోజకవర్గాధ్యక్షుడు మాతంగి తిరుపతి, నియోజకవర్గ ఇంచార్జీ నిషాని రాజమల్లు, కోశాధికారి సదానందం,మండల ఉపాధ్యక్షుడు మిట్టపల్లి రామచంద్రం,మండల ప్రధాన కార్యదర్శి నిషాని సురేష్,కార్యకర్త సత్తయ్య పాల్గొన్నారు.

ప్రయాస ఫైనల్ రౌండ్‌కు దామరకుంట విద్యార్థి



నవతెలంగాణ-మర్కుక్

జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఎన్సీఆర్‌టీ డిల్లీ వారి ఆధ్వర్యంలో వినూత్నమైన ప్రాజెక్ట్ ఎంపికలో భాగంగా ఆన్లైన్లో నిర్వహించబడుతున్న పోటీల్లో తెలంగాణ రాష్ట్రంలోనే ప్రయాస్ -2024 లో ఎన్నికైన ఏకైక పాఠశాల సిద్దిపేట జిల్లా మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరకుంటకు చెందిన విద్యార్థిని లింగ వైష్ణవి 9 వ తరగతి గైడ్ టీచర్ వై చిన్న బ్రహ్మయ్య భౌతిక శాస్త్రం అధ్వర్యంలో, ప్రయాస రెండవ దశ(ఫైనల్ రౌండ్)కు ఎన్నిక కావడం పట్ల జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాస్ రెడ్డి జిల్లా సైన్స్ అధికారి కల్లేపల్లీ శ్రీనివాస్ పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు పి.బాల్ రెడ్డి , ఉపాధ్యాయ బృంద అభినందించారు. ఈ చివరి దశలో కూడా విద్యార్థి ఉత్తమ ప్రదర్శన చేసి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

కనిపించని రక్షణ కవచం

- అధికారుల నిర్లక్ష్యం..
- నాలుగేండ్ల లో 40 పైగా సంఘటనలు.
- కేసీఆర్ సూచనలు పాటించని అధికారులు





నవతెలంగాణ-గజ్వేల్

గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన కొండపోచమ్మ, మల్లన్న సాగర్, రంగనాయక సాగర్ ప్రాజెక్టులకు సందర్శకులకు రక్షణగా లోతుగా ఉన్న చోట ఇనుప జాలీలు లేదా రాతి గోడలు నిర్మించి ప్రత్యేకంగా రక్షణ కల్పించాలని గత ప్రభుత్వంలోని కెసిఆర్ భారీ నీటి పారుదల శాఖ అధికారులకు సూచించారు. పలుసార్లు సూచనలు, సలహాలు ఆదేశాలు ఇచ్చిన పట్టించుకోలేదు. దీంతో తరచుగా జలాశయం వద్ద పర్యటకుల సందడి రోజు రోజుకు పెరుగుతుంది. అయితే వచ్చేవారికి ప్రాణం, నష్టం కలగకుండా చర్యలు తీసుకోవలసిన బాధ్యత భారీ నీటి ప్రాజెక్టుల ఇరిగేషన్ అధికారుల బాధ్యత ఉంటుంది. సంబంధించిన శాఖ అధికారులు పట్టించుకోవటం లేదని విమర్శలు వస్తూనే ఉన్నాయి. మరోపక్క ప్రాజెక్టుల సందర్శకులకు రక్షణ లేకపోవడంతో కొంత ఇబ్బందిగా ఉంటుంది. ఈత కోసం, సందర్శన కోసం గత నాలుగు ఏండ్లుగా వస్తున్న వారంతా కొందరు జాగ్రత్తలు తీసుకొని సందర్శించి వెళ్లిపోతుండగా, మరికొందరు ఈత కొట్టడం, ప్రాజెక్టులో సందడి చేయడం ప్రాణాలు వదులుతున్నారు. ఇప్పటివరకు బయటపడ్డవి కొన్ని మరికొన్ని సంఘటనలో జరిగే దాదాపు 40 పైగా సంఘట నలు జరిగి ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. లోతట్టు ప్రాంతం తెలియకపోవడమే ఈ ప్రమాదాలు జరుగుతున్నా సమీప గ్రామ ప్రజలు అంటున్నారు. రిజర్వాయర్ లోకి దిగి చనిపోగా, మరికొందరు సూసైడ్ చేసుకుంటున్నారు. టూరిస్టులు ఎక్కువగా రిజర్వాయర్ల వద్దకు వచ్చి నీళ్లలోకి దిగి ఈతరాక చనిపోతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో బాగంగా రంగనాయక సాగర్,కొండ పోచమ్మ సాగర్ రిజర్వాయర్లకు హైదరాబాద్ దగ్గర గా ఉండడంతో జనం ఎక్కువగా సందర్శిస్తున్నారు. రెండు రిజర్వాయర్ల వద్ద రెండు ప్రధాన గేట్లను ఏర్పాటు చేసి ప్రజల రాకపోకలను నియంత్రిస్తున్నా ఏదో ఒక చోట నుంచి నీళ్లలోకి దిగుతున్నారు.

ఇటీవల హైదరాబాదులోని ముషీరాబాద్ చెందిన గ్యార ధనుష్, లోహిత్, దినేశ్వర్, ఉప్పల జతిన్, సుతార్ సాయిల్ చనిపోగా, అంతకుముందు సిద్దిపేట పట్టణం గణేశ్ నగర్ కు చెందిన మరిగంటి సత్యనారాయణాచార్యులు(51) రంగనాయక సాగర్ రిజ్వాయర్‌లో దూకి సూసైడ్ చేసుకున్నారు. సిద్దిపేట పట్టణం శంకర్ నగర్ చెందిన ఇరుగదిండ్ల అశ్విని (22) రంగనాయక సాగర్ రిజర్వాయర్ లో శవమై తేలింది. సిద్దిపేట పట్టణానికి చెందిన ప్రైవేటు టీచర్ రాజు ఆర్థిక సమస్యలతో రిజర్వాయర్‌లో సూసైడ్ చేసుకున్నారు. కూకట్పల్లి కెపిహెచ్బి కాలనీ చెందిన అక్షయ వెంకట్, సికింద్రాబాద్ బోయిన్పల్లికి చెందిన రాజన్ శర్మ సాఫ్వేర్ ఉద్యోగులు నీటి మునిగి చనిపోయారు. శేర్లింగంపల్లి కింద ఎండి అబ్దుల్ ఆసిఫ్ ఈత కోసం వెళ్లి చనిపోయారు. గజ ఈత గళ్ళు అందుబాటులో లేకపోవడం కూడా ఇబ్బందిగా ఉంది. భారీ నీటిపారుదల శాఖ అధికారులు గజ ఈతగాలను అందుబాటులో ఉంచవలసిన అవసరం ఉంది. ఇరిగేషన్ అధికారులుప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయడంతో పాటు ప్రాజెక్టు చుట్టూ కట్టపై సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడూ పర్యవేక్షించాలి.

లోతు ప్రారంభం వద్ద బారికెట్లు బిగించాలి



ప్రాజెక్టులో లోతు ప్రారంభం వద్ద భారీ కేట్లను బిగించి ప్రమాదాలను నివారించాలి. అధికారులు దృష్టిపెడితే సమస్య పరిష్కార మవుతుంది. ప్రాణం నష్టాన్ని నివారించాలి. సందర్శకుల తాకిడి పెరుగుతుంది. దీని దృష్టిలో పెట్టుకొని రక్షణ ఏర్పాటు చేయాలి.

-కనకరాజు. ములుగు

గజ ఈతగాలను ఏర్పాటు చేయాలి.



సాగునీటి ప్రాజెక్టుల వద్ద నీటి నిలువలు ఉండడంతో ప్రజల సందర్శన ఉంటుంది. ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలి. లోతైన ప్రాంతాన్ని గుర్తించి ముందు భాగంలోన జాలీలు ఏర్పాటు చేయాలి. లోతు తెలవకపోవడం వల్లనే సందర్శకులు, పర్యాటకులు ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రాణం నష్టం కలగకుండా చూడాలి.

-ఆంజనేయులు. ములుగు

మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు

- పలు మండలాల్లో రోడ్డు భద్రతపై అవగాహన



నవతెలంగాణ-చేర్యాల

మానవ తప్పిదాల వల్లనే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని చేర్యాల సీఐ ఎల్.శ్రీను, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ క్రిస్టోఫర్ తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా బుధవారం చేర్యాల పట్టణ కేంద్రంలోని మార్కెట్ చౌరస్తాలో వారు, చేర్యాల ఎస్ ఐ పీ.నీరేశ్ ఆధ్వర్యంలో ట్రాఫిక్, రోడ్డు నిబంధనల గూర్చి వాహనదారులు, ఆటో డ్రైవర్లు, వ్యాపారస్తులు, ఏరియా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలిపారు. నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించి వాహనం నడపాలని సూచించారు. ఒక్క రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని ఆర్థికంగా,మానసికంగా, శారీరకంగా, కృంగదీస్తుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని తెలిపారు. ఆటోలలో పరిమితికి మించి ప్రజలను ఎక్కించుకోవద్దని, రాంగ్ రూట్లో వాహనాలు నడపవద్దని సూచించారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరికి ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు తెలుసు అయినా వాటిని పాటించకుండా ఇష్టం వచ్చినట్లు నడిపి ప్రమాదాలకు గురి అవుతున్నారన్నారు.

నంగునూరు: జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా బుధవారం రాజగోపాల్ పేట ఎస్సై ఆసీఫ్, సిబ్బందితో కలిసి నంగునూరు మండల కేంద్రంలో వాహనదారులు, యువకులు, ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సూచించారు.

తొగుట: మద్యం సేవించి ఆటోలు నడిపితే కఠిన చర్యలు తప్పవని తొగుట ప్రొబిషనర్ ఎస్ఐ అరుణ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా సిబ్బందితో కలిసి ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని సూచించారు. మద్యం సేవించి ఆటోలు నడపవద్దన్నారు. పరిమితికి మించి ఆటోలో ప్యాసింజర్‌ను ఎక్కించుకోవద్దని తెలిపారు. వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరె న్స్ కలిగి ఉండాలని చెప్పారు.

బెజ్జంకి: మైనర్ డ్రైవింగ్ పై చట్టపరమైన చర్యలు చేపడుతామని ఎస్ఐ క్రిష్టారెడ్డి వాహనదారులను హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామంలోని రాజీవ్ రహదారి వద్ద రోడ్డు నిబంధనలు, మైనర్ డ్రైవింగ్,హెల్మెట్ వినియోగంపై ఎస్ఐ క్రిష్టారెడ్డి వాహనదారులకు అవగాహన కల్పించారు. ఇంచార్జీ ఎంపీడీఓ అంజయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

- పలు మండలాల్లో సంక్రాంతి సందర్బంగా క్రీడా పోటీలు



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి ముత్యాల బుచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండలం బుస్సాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ సదాశివరెడ్డి ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమశిక్షణ అలవర్చుకొనేందుకు క్రీడలు దోహదపడతాయని క్రీడలు మనిషికి మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, సమయస్ఫూర్తి ఉంటేనే విజయం సులభంగా వస్తుందని అన్నారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన యువకులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ ఎర్రబోలు రాజిరెడ్డి, నర్సింలు, ఐలయ్య నరేష్, మోత్కూరు రవి మోత్కూరి శ్రీనివాస్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

వెంకటాపూర్ గ్రామంలో: గ్రామ స్థాయి నుంచే యువత క్రీడల్లో పాల్గొనాలని ఎర్ర ప్రకాష్ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్బంగా సిద్దిపేట రూరల్ మండలం వెంకటాపూర్ గ్రామంలో ఎర్ర ప్రకాష్ ఆధ్వర్యంలో గ్రామ యువకులకు వాలీబాల్ క్రికెట్ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ప్రతి ఒక్కరు గ్రామస్థాయి నుంచి రాష్ట్ర జాతీయ స్థాయి వరకు క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన యువకులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు ముత్యాల దేవేందర్ రెడ్డి, రాజ్ మహమ్మద్, నేషనల్ ఫిట్నెస్ ట్రైనర్ ఎర్ర విజయ్ కుమార్, చంద్రం, శ్రీకాంత్, ఆనంద్, పాల్గొన్నారు.

జగదేవపూర్: యువతకు క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో స్థానిక గ్రామ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుద్ద నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్,వాలీబాల్ టోర్నమెంట్ గత మూడు రోజులుగా కొనసాగింది. పోటీల్లో గెలుపొందిన జట్లకు బహుతులు అందించారు. యువకులు సన్మార్గంలో నడవాలని తెలిపారు. యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కో ఆప్షన్ ఎక్బల్, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాగుల రాజు, మాజీ వార్డు సభ్యులు మహేష్, సత్యం, పతిమ అలిమ్, గణేష్, బాల్ నరసయ్య, పాల్గొన్నారు.

తొగుట : యువత క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ దేవునూరి పోచయ్య అన్నారు. బుధవారం సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని ఎల్లారెడ్డిపేట గ్రామంలోని యువకులకు వాలీబాల్‌క్రీడా పోటిలు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువకులో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇలాంటి క్రీడా పోటీలు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. గ్రామ యువకుల కోరిక మేరకు ప్రతి సంక్రాంతి పండుగ రోజున క్రీడా పోటీలను నిర్వహింస్తున్న మన్నారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన టీంలకు నగదు రూపంలో ప్రదానం చేశారు. ఎండీ మజ్జు భాయ్ క్రీడా కారులకు వాలీబాల్ నెట్, వాలీబాల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎండీ మజ్జు భాయ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన బీజేపీ శ్రేణులు

- శాలువ కప్పి ఘన సన్మానం



నవతెలంగాణ-బెజ్జంకి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారును మంగళ వారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎంపీ కార్యలయంలో మండల బీజేపీ శ్రేణులు మర్యాద పూర్వకంగా కలిసినట్టు బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి బుధవారం తెలిపారు. కేంద్ర మంత్రిని మండలాధ్యక్షుడు కొలిపాక రాజు, రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ,జిల్లా కౌన్సిల్ మెంబర్ బుర్ర మల్లేశం గౌడ్ ,మండల నాయకులు తదితరులు శాలువ కప్పి సన్మానించిట్టు మహిపాల్ రెడ్డి తెలిపారు.

మండలాధ్యక్షుడికి కేంద్ర మంత్రి సన్మానం

రెండో దఫా నూతన బీజేపీ మండలాధ్యక్షుడిగా ఎన్నికైన కొలిపాక రాజును కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శాలువ కప్పి సన్మానించారు. ప్రజల ఆకాంక్షలక నుగుణంగా బీజేపీ శ్రేణులు పని చేస్తూ మరింత పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచినట్టు కొలిపాక రాజు తెలిపారు.

రక్త దానం చేసిన యువకుడు



నవతెలంగాణ-గజ్వేల్

18వ సారి రక్త దానం చేసిన ఆర్ఎంపి కరుణాకర్ గజ్వేల్‌కు చెందిన కేతోజి నవ్య ప్రసూతి కోసం మెడిసిటి ఆసుపత్రిలో చేరగా ఆమెను పరీక్షించిన రక్తం తక్కువగా ఉందని చెప్పారు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు సోషల్ మీడియా ద్వారా తెలిసే విధంగా చేశారు. దీంతో ఓ నెగిటివ్ బ్లడ్ అని చెప్పగా అత్యవసరంగా బ్లడ్ అవసర ముందాన్ని తెలుసుకున్న కర్ణాకర్ ఆసుపత్రికి వెళ్లి రక్త దానం చేశారు. దీంతో పలువురు అతన్ని అభినందించారు.

పండుగ పూట ప్రమాదం

- చాకలి ఐలమ్మ విగ్రహ దిమ్మె వద్ద రోడ్డు ప్రమాదం
- యువకుడి తలకు తీవ్ర గాయాలు..రక్తస్రావం
- మరో యువకుడి కాలుకు గాయం



నవతెలంగాణ-బెజ్జంకి

సంక్రాంతి పండుగ పూట యువకుడి తలకు తీవ్ర గాయాలై రక్తస్రావమవగా.. మరో యువకుడి కాలుకు గాయాలైన సంఘటన మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద మంగళవారం రాత్రిపూట చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి అనుబంధ గ్రామం ఎల్లంపల్లికి చెందిన బోనగిరి మహేందర్ తన స్నేహితుడు ఈర్ల రాజశేఖర్ టీఎస్ 10 ఈహేచ్ 6160 ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. ఈ క్రమంలో చాకలి ఐలమ్మ విగ్రహం దిమ్మె వద్ద ప్రమాదం జరిగింది. ఘటన స్థలాన్ని పోలీసుల పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నామని, తీవ్ర గాయాలై రక్తస్రావం జరిగిన మహేందర్ ను మేరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్ పట్టణంలోని అపోలో రీచ్ ఆస్పత్రికి మరో యువకుడు రాజ శేఖర్ ను కరీంనగర్ ప్రభు త్వాస్పత్రికి తరలించినట్టు ఎస్ఐ క్రిష్టారెడ్డి తెలిపారు. సంఘటపై విచారణ చేపడుతామని ఎస్ఐ తెలిపారు.

హెల్మెట్ భారం కాదు..రక్షణకవచం:ఎస్ఐ క్రిష్టారెడ్డి

ఇటీవల రోడ్డు ప్రమాదాలు తీవ్ర చోటుచేసుకుంటున్నాయని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ దరించడం తలకు రక్షణకవచమని ఎస్ఐ క్రిష్టారెడ్డి సూచించారు. సంక్రాంతి పండుగ రోజు రాత్రి సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడి తలకు తీవ్ర గాయాలై రక్తస్రావమ వ్వడం బాధకరమని ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ దరించి తలకు రక్షణగా ఉంటుదని ఎస్ఐ తెలిపారు. హెల్మెట్ దరించకుండా ద్విచక్ర వాహనం నడపడం,మైనర్లకు వాహనాలివ్వడం చట్టరీత్యా నేరమని..ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించి ఉల్లంఘించిన వాహనదారులపై చట్టపరమైన చర్యలు చేపడుతామని ఎస్ఐ క్రిష్టారెడ్డి హెచ్చరించారు.

అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు వర్తింపచేయాలి

- గ్రామసభలు ద్వారనే లబ్ధిదారులను ఎంపిక చేయాలి



నవతెలంగాణ-రాయపోల్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నిజమైన అర్హలకు వర్తింప చేసే విధంగా అధికారులు పనిచేయాలని రాయపోల్ మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్ అన్నారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు సంబంధించిన లబ్ధిదారులను ఎంపిక చేయడానికి సర్వే, గ్రామ సభల నిర్వహణకు సంబంధించిన మార్గదర్శకాలను వివరించడానికి ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా వాస్తవాలను దృష్టిలో పెట్టుకొని సర్వేలు గ్రామసభలు నిర్వహించాలని పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎలాంటి తగాదాలకు నిర్లక్ష్యానికి, తావులేకుండా ప్రభుత్వ పథకాలు అమలు అయ్యేటట్లు చూడాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో బాలయ్య , తహసీల్దార్ దివ్య , ఎంపీవో శ్రీనివాస్ , ఎంఎవో నరేష్, ఎపివో రాములు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణాధికారులు, రెవిన్యూ అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్: రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల మంజూరి, ఇందిరమ్మ ఇండ్ల సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించాలని జగదేవపూర్ మండలం ప్రత్యేక అధికారి వినయ్ కుమార్ ఎంపీడీవో బి.యాదగిరిలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, వ్యవసాయ శాఖ, రెవిన్యూ శాఖ అధికారులతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 21 నుండి 24 వరకు గ్రామాలలో గ్రామ ప్రత్యేకాధికారుల సమక్షంలో గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. గ్రామ సభలో ప్రజలందరూ పాల్గొనేలా చూడాలని అన్నారు.గ్రామస్థాయిలో పూర్తి విచారణ చేసి అర్హులైన వారిని ఎంపిక చేయాలని అన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసే గ్రామ సభలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణమోహన్ రావు, మండల పంచాయతీ అధికారి ఖాజా మొయినొద్దీన్, మండల వ్యవసాయ అధికారి యు. వసంతరావు, సూపరిండెంట్ ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

రైతు కూలీలందరికీ ఆత్మీయ భరోసాను అమలు చేయాలి

- డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

నవతెలంగాణ-రాయపోల్/గజ్వేల్

వ్యవసాయ(రైతు) కూలీలందరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని, గుంట భూమి ఉన్న రైతులను రైతు కూలీలుగా గుర్తించకపోవడం అన్యాయమని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి అన్నారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రంలో, గజ్వేల్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎకరంలోపు భూమి ఉన్న రైతులు తెలంగాణలో 24.57 లక్షల మంది ఉన్నారన్నారు. ఎకరంలోపు 5 గుంటలు 10 గుంటల భూమి ఉన్నా రైతులుగా పరిగణిస్తూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు అనర్హులుగా పరిగణిస్తే దాదాపు 24 లక్షల కుటుంబాలకు అన్యాయం జరుగే అవకాశం ఉందన్నారు. కాబట్టి ఎకరంలోపు రైతులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపచేసి, కోతలు లేకుండ రైతు కూలీలందరికీ రూ.12 వేలు ఇవ్వాలన్నారు. ఉపాధి హామీలో కనీసం 20 పనిదినాలు ఉండాలనే నిబంధన వలన చాలా మంది నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి దీనిని సరిచేసి పేదలకు అందేవిధంగా చేయలన్నారు. గ్రామ సభలు ఏర్పాటు చేసి నియోజకవర్గంలో అత్యంత పేదలకు ఇళ్ల ఎంపికను వర్తించే విధంగా ఎంపిక ప్రక్రియ కొనసాగిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు చిన్న మల్లయ్య, నాగరజు, రాజు, దేవయ్య పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ఒకే విడతలో చెల్లించాలి

- డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

నవతెలంగాణ-మిరుదొడ్డి

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద కూలీలకు ఇచ్చే ఆర్థిక సహాయాన్ని ఒకే విడతలో చెల్లించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. జీవో 42 ను సవరించి ఒక ఎకరంలోపు వున్న ప్రతి కూలీ కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఆర్థిక సహాయం అందించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్నందన రెండు విడతలో చెల్లిస్తే కూలీ కుటుంబాలు ఆరు వేల రూపాయలు నష్టపోతున్నందున ఒకే విడతలో రూ.12 వేల ఆర్థిక సహాయం అందజేసి ఎన్నికల హామికి కట్టుబడి వుండాలన్నారు. ఈ కార్యక్రమం లో డీబీఎఫ్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్ పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం | 16 జనవరి 2025 | www.navatelangana.com

కాల్వను పూర్తి చేయాలని రైతుల ఆందోళన



నవతెలంగాణ-దుబ్బాక

మల్లన్న సాగర్ సబ్ కెనాల్ 4ఎల్ డిస్ట్రిబ్యూటరీ కాలువ నిర్మాణ పనుల్ని వెంటనే పూర్తి చేయాలని పెద్ద చీకోడు మాజీ ఎంపీటీసీ సభ్యులు ఎల్.రామ్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం దుబ్బాక-ముస్తాబాద్ ప్రధాన రహదారిపై కమ్మర్ పల్లి, అచ్చుమాయిపల్లి, మల్లాయిపల్లి, పోతారం, శిలాజీ నగర్ గ్రామాలకు చెందిన పలువురు రైతులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కెనాల్ పనులను వెంటనే పూర్తి చేసి యాసంగి పంటలకు నీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దుబ్బాక మండలంలోని బల్వంతాపూర్ నుండి శిలాజీ నగర్ వరకు నిర్మిస్తున్న 4ఎల్ డిస్ట్రిబ్యూటరీ కాలువలో భాగంగా రైతులు తమ విలువైన భూములను కోల్పోయారని, రాష్ట్ర ప్రభుత్వం తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో పలు గ్రామాలకు చెందిన రైతులు స్వామి, యాదగిరి, రామచంద్రం, నారాయణరెడ్డి, బాలయ్య, ఎల్లం, నరేందర్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.

ఘనంగా క్రికెట్ క్రీడా సంబరాలు



నవతెలంగాణ-చేర్యాల

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని చేర్యాల స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం క్రికెట్ క్రీడా పోటీలు నిర్వహించారు. క్రీడా పోటీలలో రమా ఫణీంద్ర టీం ఘనవిజయం సాధించినట్లు స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు కోన నర్సింహులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడ పోటీలు గత పదేండ్ల నుంచి సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. విజేతలకు రూ.10వేల నగదు బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, తాడెం వేణు, పశ్చిమడ్ల శ్రీను, పోలోజు విజయ్, పిల్లి ఆనంద్, కక్కర్ల నరేష్, బూరుగు రాజు, కొట్టె కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

21 నుంచి గ్రామసభలు ప్రారంభం

-గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ



నవతెలంగాణ-మర్కుక్

ఈనెల 21 నుంచి గ్రామసభలు ప్రారంభించి 24 వరకు నిర్వహించాలని గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ సూచించారు. మర్కుక్ మండల ఎంపీడీవో కార్యాలయంలో మర్కుక్ తహసిల్దార్ ఆరిఫా ఆధ్వర్యంలో మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో చంద్రకళ మాట్లాడుతూ గ్రామసభల్లో ప్రజలకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను గుర్తించి ఉన్నత అధికారులకు సిఫారసు చేస్తారని, ఎంపిక విధానం పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ఎలాంటి ఒత్తిళ్లకు తలవంచద్దని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి ఎంపీడీవో అశోక్ కుమార్ ఏడీఏ అనిల్ కుమార్ ఆర్ఐలు శ్రీధర్ యాదగిరి, శ్రీదర్, మండలస్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులున్నారు.

శంభు దేవాలయం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కొండపాక

ఆరోగ్య ప్రదాత దుద్దెడ శంభు దేవుని క్యాలెండర్‌ను బుధవారం ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర సేవాసమితి ట్రస్ట్ చైర్మెన్ మంచాల శ్రీనివాస్ మాట్లాడుతూ బ్రహ్మభట్ల శ్రీనాథ శర్మ సిద్ధాంతి రూపొందించిన పంచాంగం ఆధారంగా క్యాలెండర్‌ను రూపొందించినట్లు వివరించారు. హైందవ సంస్కృతి సంప్రదాయాలతో కూడిన ఖచ్చితత్వం మేరకు క్యాలెండర్లో తిథి, నక్షత్రాలను పొందుపరిచినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా ఈనెల 24, 25, 26 తేదీలలో జరగబోయే శంభుదేవుని వార్షిక బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరం చేసామన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్ ,కోశాధికారి వడ్లకొండ శ్రీనివాస్, ట్రస్ట్ సభ్యులు పెద్ది కుమారస్వామి, మంచాల కృష్ణమూర్తి, అమిరిశెట్టి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో పాడి గేదె మృత్యువాత

నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం సిరిసనగండ్ల గ్రామం రైతు దేవి రెడ్డి రామ్ రెడ్డికి చెందిన పాడి గేదే విద్యుద్ఘాతానికి గురై మృత్యువాత చెందింది. బుధవారం మేతకు వెళ్తూ ట్రాన్స్ ఫార్మర్ గద్దెకు తాకడంతో విద్యుద్ఘాతానికి గురైంది. సుమారు రూ.60 వేల నష్టం వాటిల్లిందని రైతు తెలిపాడు.

ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేయండి

నవతెలంగాణ-గజ్వేల్



ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేసి గ్రామాల్లో చెరువు, కుంటలు నింపాలని గజ్వేల్ మండలం కొలుగూరు మాజీ ఎంపీటీసీ గొడుగు జ్యోతి స్వామి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయకపోవడంతో చెరువు కుంటలు ఎండిపోతున్నాయని దీంతో రైతులు రబీ సీజన్లో రైతులను పంటలు ఎలా పండిస్తారన్నారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టు నుండి నీటిని ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం ఉంటుంది ఆయన ఆవేద చెందారు. రైతుల పట్ల కక్ష సాధింపు చర్యలు ప్రభుత్వం మానుకోవాలన్నారు.

అనంత పద్మ నాభ స్వామిని దర్శించుకున్న నర్సారెడ్డి



నవతెలంగాణ-ములుగు

ములుగు మండలం క్షీరసాగర్ గ్రామంలో ప్రతి యేటా కనుమ పండుగ రోజు జరిగే అనంత పద్మ నాభ స్వామి జాతర ఉత్సవాలు బుధవారం కొన్యాల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ జాతర ఉత్సవాలకు గజ్వేల్ మాజీఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నర్సారెడ్డి మాట్లాడుతూ అనంత పద్మ నాభ స్వామి వారి ఆశీస్సులు ఎలావేళల ప్రజల అందరిపై ఉండాలని ఆ భగవంతుడుని వేడుకుంటున్నాని అన్నారు. ఆయన వెంట జిల్లా కో ఆప్షన్ మెంబెర్ సలీం, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తమల శ్రీనివాస్, క్షీరసాగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆదాసు మహేందర్,ప్రభాకర్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న నాగు ముదిరాజ్



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ బీజేపీ సీనియర్ నాయకుడు నాగు ముదిరాజ్ తమిళనాడు వ్యక్తికి ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా నాగు ముదిరాజ్ మాట్లాడుతూ తమిళనాడుకు చెందిన బీజేపీ క్రియాశీల కార్యకర్త బోరు బండిపై పనిచేస్తూ ఉన్న క్రమంలో బోర్ బండి నుండి గజ్వేల్ బైపాస్ వద్ద రోడ్డుపై వదిలిపెట్టారని తను తమిళనాడు వెళ్లడానికి దారి ఖర్చులకోసం గజ్వేల్ బీజేపీ కార్యాలయానికి రావడం జరిగిందని వారికి దారి ఖర్చుల నిమిత్తం బీజేపీ నాయకులు మనోహర్ యాదవ్, నాయిని సందీప్, బారు అరవింద్, సురేష్, బందారు మహేష్ అందరం కలిసి ఆర్థిక సాయం అందజేశామన్నారు

ఊరూరా ఘనంగా సంక్రాంతి పండుగ సంబరాలు











నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని గుంతపల్లి గ్రామానికి చెందిన పడమటి అనంతరెడ్డి తన సేవా దృక్పథాన్ని మరొకసారి చాటారు. ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే పదానికి నిలువెత్తు నిదర్శనం ఆయన, ఎన్నో సామాజిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు గత కొన్ని సంవత్సరాలు నుంచి నిర్వహిస్తున్నారు. వృద్ధులకు ఆసరాగా చేతికర్రలతో ప్రారంభించిన ఉచిత సేవా కార్యక్రమం నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. కరోనా సమయంలో కూరగాయల పంపిణీ, శానిటైజర్స్, రోగులకు ఆసుపత్రి చికిత్స కోసం ఆర్థిక సహాయం, ఆక్సిజన్ సిలిండర్లను అందించడం, ప్రమాదవశాత్తు రైతులకు చెందిన పశువులు చనిపోతే వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ఆర్థికంగా సహాయం చేస్తున్నాడు. దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకునే ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ, వర్షాకాలం వస్తే గొడుగులు, పండుగల సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ ఎన్నో సేవా కార్యక్రమాలు, దేవాలయాల నిర్మాణాలకు ఆర్థిక సహాయం అందించడం, ఆడబిడ్డల పెళ్ళిళ్లకు ఆర్థిక సాయం చేయడం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామంలోని 440 కుటుంబాలకు ప్రతి ఇంటికి 23 రకాల నిత్యావసర సరుకులు, ప్రతి కుటుంబానికి ఒక కిలో మటన్ తానే స్వయంగా వెళ్లి పంపిణీ చేశారు. తన సొంత నిధులతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనంతరెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో ఎదిగి ప్రజలకు సేవ చేసే అవకాశం రావాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

నవతెలంగాణ-చౌటకూర్

మండలంలోని గంగోజిపేట గ్రామంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా మంగళవారం జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కాశపాగ ఇమ్మయ్య గారి ఆధ్వర్యంలో వాలి బాల్ పోటీలు రెండు రోజులు నిర్వహించారు. ఈ గవర్నమెంట్‌లో గ్రామానికి చెందిన యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలను ఇమ్మయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ఆటలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామ యువకులు ఆటలు ఆడడంతో వ్యాయామం ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ క్రీడలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ పోటీలో మొదటి బహుమతి గ్రామానికి చెందిన కుమ్మరి ప్రశాంత్ టీం గెలుపొందగా, రెండవ బహుమతి షేక్ వాసీఫ్ టీం, మూడవ బహుమతి ముత్యాలు టీంలు గెలుపొందించారు. బుధవారం రోజు గెలుపొందిన వారికీ ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబెర్ కాశపాగ ఇమ్మయ్యాగారు ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతుల ప్రదానం చేశారు. ఈ ఆటల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలాగౌడ్, మాజీ విద్య కమిటీ చైర్మన్ కుమ్మరి అశోక్,డీలర్ గంగాదరి ప్రసాద్, యూసుఫ్ కుమ్మరి శ్రీకాంత్, శివరాజ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మనూర్

నాగల్గిద్దా మనూర్ మండలాల పరధిలోని గ్రామాలలో సంక్రాత్రి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు రంగు రంగుల ముగ్గులు వేసి, చిన్న పిల్లలు, పెద్దలు గాలి పాటలు ఎగురవేస్తూ సంతోషంతో పండుగ చేసుకున్నారు.

నవతెలంగాణ-సంగారెడ్డి

సంక్రాంతి పండుగ సందర్భం తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో మూడో వార్డులో ముగ్గుల పోటీలు, గాలిపటాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్, సంఘం నాయకులు రమేష్ చవాన్, రాముని రాజు, సూర్యకాంత్, లక్ష్మణ్, చిన్న, సాయి, సురేష్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-సంగారెడ్డి



సంక్రాంతి పండుగ సందర్భంగా ఫోరమ్ ఫర్ బెటర్ ఆధ్వర్యంలో గాలి పటాలు ఎగురు వేశారు.పోతిరెడ్డిపల్లిలో ఉత్సాహంగా గాలి పటాలు ఎగురు వేసి ఒకరికొకరు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ అనాది గా వస్తున్న సంప్రదాయ పండుగల విశిష్టతను కాపాడుతూ భవిష్యత్తు తరాలకు అందించే వారసత్వ సంపదలు మన భారతీయ పండుగలని అన్నారు. ఇలాంటి పండుగలను జరుపుకోవడం సాంస్కృతిక జీవనంలో భాగమన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఉపాధ్యక్షులు సజ్జద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, సహా కార్యదర్శి పాండు రంగం, శ్రీకాంత్, కార్య వర్గ సభ్యులు సాయి వరాల, స్థానిక యువత చిత్తరి కృష్ణ, మనోహర్,సాయి, లడ్డు, అజార్, వంశీ, నిజం, శివ, తదితరులు పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు. అదే విధంగా హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ అధ్యక్షులు రాహుల్ ఆధ్వర్యంలో గాలిపటాలను ఎగురవేశారు. మాట్లాడుతూ పండిన పంటల రాశులతో ఇండ్లు కలకలడాలని, అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. యూత్ నాయకులు, అఖిల్, పృథ్వి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-న్యాల్ కల్

మండలంలోని చాల్కి, చికుర్తి, న్యాల్ కల్, మెటల్ కుంట, రేజింతల్ తదితర గ్రామాల్లో మహిళలు చిన్నారులు సంక్రాంతి పండుగను ఘనంగా చేసుకున్నారు. ప్రతి ఇంటిలో బంధువులతో సందడి కనిపించింది. భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. రత్నాపూర్, టేకుర్, గ్రామాల్లో సంక్రాంతి భోగి పండుగ గ్రామస్తుల ఆధ్వర్యంలో బసవేశ్వర చౌక్ వద్ద జెండాను ఆవిష్కరించారు. ఆలయంలో భగవంతుడికి దర్శించుకున్నారు. అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఒకరినొకరు పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రత్నాపూర్ శాంత్ కుమార్ పాటిల్,రాజ్ కుమార్ హలి, బసవరాజ్ హలె, బసవరాజ్, శివకుమార్, టేకుర్ నాగేశ్, మల్లయ్య స్వామి, తదితరులున్నారు.





నవతెలంగాణ-చౌటకూర్

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని వివిధ గ్రామాలలో మహిళలు, చిన్నపిల్లలు ముగ్గులు వేసి భోగి, మకర, కనుమ అను మూడు రోజుల సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. యువకులు గాలిపటాలు ఎగురవేస్తూ ఆటపాటలతో డ్యాన్సులు చేస్తూ ఈ పండగలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పలు గ్రామాలలో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అందులో భాగంగా మంగళవారం కోడూరు గ్రామంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీల్లో గెలుపొందిన అభ్యర్థులకు బహుమతులను పుల్కల్ ఎస్సై పాటిల్ క్రాంతికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతులు అందజేశారు. విశ్వహిందూ పరిషత్ సభ్యులు సుభాష్ చంద్రర్, కార్యకర్తలు, మహిళలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ- జోగిపేట

సంక్రాంతి పండగ వేడుకలను మూడు రోజుల పాటు జోగిపేట ప్రజలు ఘనంగా చేసుకున్నారు. మహిళలు సంక్రాంతి ముగ్గులు చూడముచ్చటగా వేశారు. చిన్న పెద్ద తేడా లేకుండా గాలిపటాలను ఎగురవేశారు. భోగి, సంక్రాంతి, కనుమ పండగలను ఆనందంగా , ఉత్సహభరితంగా చేసుకున్నారు.

యువతలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకే డీపీఎల్

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్ రెడ్డి



నవతెలంగాణ-మిరుదొడ్డి

యువతలో ఐక్యమత్యాన్ని పెంపొందించడంతో పాటు క్రీడా స్ఫూర్తిని నింపేందుకు ఏర్పాటు చేసిన డీపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఎంతగానో దోహదపడిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్ రెడ్డి అన్నారు. మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో బిఆర్ఎస్ యువ నాయకుడు రంగమైన యాదగిరి సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ధర్మారం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ యువతలో నూతన ఉత్సాహాన్ని కలిగించిందన్నారు. సెల్ఫోన్లకే పరిమితమవుతున్న యువత క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసి యువకులందరినీ ఏకతాటిపైకి తీసుకురావడంపై హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో 8 క్రికెట్ జట్లు పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని చాటుకున్నారు. ఫైనల్ కు ఇరు జట్లు హెూరాహెూరీగా పోరాడి క్రీడా స్ఫూర్తిని చాటుకున్నారు. గెలిచిన జట్టుతో పాటు రన్నరప్ జట్టుకు ప్రైజ్ మనీ, బహుమతులను అందజేశారు. యువత మంచి మార్గంలో నడిపించాలనే సంకల్పంతో యాదగిరి చేసిన ప్రయత్నంలో గ్రామస్తులతో పాటు యువకులు భాగస్వాములు కావడం హర్షించదగ్గ విషయమన్నారు. రాబోయే రోజుల్లో ధర్మారం గ్రామ యువత క్రీడల్లో రాణించి మంచి గుర్తింపును తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

పోలీసుల అత్యుత్సాహం..ఇబ్బందుల్లో ప్రజలు



నవతెలంగాణ-మిరుదొడ్డి

పోలీసుల అత్యుత్సాహంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులకు గురయ్యారు. అక్బర్పేట భూంపల్లి మండలం విరారెడ్డిపల్లి గ్రామ శివారులో ఉన్న బండ మల్లన్న జాతరకు తరలివచ్చిన ప్రజలకు పోలీసులు పకడ్బంద్ గా బందోబస్తు నిర్వహించాల్సిన పోలీసులు అత్యుత్సాహంగా వ్యవహరిస్తున్నారు. మీరు ఎవరైతే మాకేంది మా ఇష్టం డ్యూటీ అయితే చాలు అని వల్గర్ గా మాటలు మాట్లాడుతూ పోలీసులు ప్రజలు తిరగబడిన వారిని పోలీసులు బెదిరింపులు గురి చేశారు. ప్రజలకు ఇబ్బంది కల్గకుండా బందోబస్తు నిర్వహించాల్సిన పోలీసులు ప్రజలపై బూతులు మాట్లాడ సరికాదని వారు అన్నారు. జాతర కమిటీ సభ్యులను కూడా అదేవిధంగా బెదిరింపులకు గురిచేశారు. ఆలయ కమిటీ సభ్యులపై కూడా అదే విధంగా ఉంచడంతో పోలీసుల తీరుపై ఆలయ కమిటీ సభ్యులు కూడా పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐడెంటి కార్డు ఉన్న ఆలయ కమిటీ సభ్యులను కూడా మాకేం అవసరం అని వారిపై అదేవిధంగా మాట్లాడారు. ఉన్నత అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

కోలి సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎంపిక పట్ల హర్షం



నవతెలంగాణ-గజ్వేల్

అఖిల భారతీయ కోలి సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా హైకోర్టు న్యాయవాది, నాచగిరి ఆలయ పాలకమండలి పూర్వ అధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుదవారం ఆయనను గజ్వేల్‌లోని తన కార్యాలయంలో సత్కరించి మాట్లాడారు. కోలీ సమాజ్ జాతీయ కార్యవర్గంలో యాదగిరికి అవకాశం కల్పించడం ఆయనకు ఉన్న చిత్తశుద్ధి, నిబద్ధత, అంకిత భావానికి నిదర్శనమని కొనియా డారు. జాతీయ స్థాయిలో అట్టడుగున నిలిచిన తన సమాజ అభివృద్ధికి విస్తృత సేవలు అందిస్తూ జాతీయ అధ్యక్షులు వీరేంద్ర కశ్యప్‌కు అండగా నిలిచి రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్యా పరంగా కోలి సమాజాన్ని తీర్చిదిద్దాలని వివరించారు.

చేనేత జౌళి శాఖకు సహకారం



నవతెలంగాణ-అక్కన్నపేట

చేనేత జౌళి శాఖకు తెలంగాణ ప్రభుత్వం రూ.168 కోట్లు నిధులను మంజూరు చేసిన సందర్భంగా పద్మశాలి చేనేత సంఘం అంతకపేట అధ్యక్షులు శ్రీరాముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టికి, రాష్ట్ర రవాణా, బీసీ, సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావులకు పాలభిషేకం బుధవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, అంతక పేట గ్రామ శాఖ అధ్యక్షులు కాశ బోయిన రవి, వార్డు సభ్యులు కోలా లక్ష్మారెడ్డి, పింగిలి శ్రీనివాస్ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు బండి అఖిల్, కొయ్యడ సురేష్, పద్మశాలి సంఘం నాయకులు గుడిమల్ల చంద్రశేఖర్, వడ్డేపల్లి రాజేశం, దార్న రామచంద్రం, దాసరి గాలయ్య, వడ్డేపల్లి వెంకట మల్లు, ఇప్పకాయల రవి, కోటరాజు, వడ్డేపల్లి శ్రీనివాస్, బింగి కనకవ్వ, కోట అంబదాసు, ఇప్పకాయల శ్రీధర్, బింగి సత్తయ్య, బింగి వెంకటేష్, వడ్డేపల్లి రాజేశం, బండారి సమ్మయ్య, తదితరులు, పాల్గొన్నారు.

గ్రామాల్లో ఉల్లాసంగా సంక్రాంతి సంబరాలు









నవతెలంగాణ-రాయపోల్

సంక్రాంతి పండగను పురస్కరించుకొని మండల పరిధిలో అన్ని గ్రామాల్లో ప్రజలందరూ ఉల్లాసంగా సంతోషంగా నిర్వహించుకున్నారు. సంక్రాంతి పండుగను సాంప్రదాయబద్ధంగా మూడు రోజులు నిర్వహిస్తారు. సోమ వారం భోగి, మంగళవారం సంక్రాంతి, బుధవారం కనుమ గా మూడు రోజులు పండుగను నిర్వహిస్తారు. సంక్రాంతి ప్రత్యేకంగా మహిళలు తెల్లవారుజామున ఇళ్ళ ముందు వాకిట్లో రంగురంగుల ముగ్గులను ఆకర్షణీయంగా వేసి శుభాకాంక్షలు తెలియజేస్తారు. ఇంటిల్లిపాది నూతన వస్త్రాలను ధరించి ప్రత్యేకంగా పిండి వంటలను చేసి కుటుంబ సభ్యులందరితో ఉల్లాసంగా భోజనం చేస్తా రు. పిల్లలు, యువకులు సంక్రాంతి రోజున గాలిప టాలు ఎగురవేస్తూ ఆనందంగా ఆడుకుంటారు. గాలిపటా లకు ప్రత్యేకత సంక్రాంతి పండుగ. సాంప్రదాయం ప్రకారం సంక్రాంతి పండగను చాలా ఘనంగా నిర్వహించుకుంటారు.

నవతెలంగాణ- గజ్వేల్ : సంక్రాంతి పండుగ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ప్రతి ఇంటి ముందు సంక్రాంతి ముగ్గుల దృశ్యాలు కనువిందు చేశాయి. మల్లన్న సాగర్ పరిధిలోని పలు గ్రామాల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. చిన్నల్లు పెద్దలు గాలిపట-ాలతో సందడి చేశారు. రంగురంగుల పతంగులతో పాటు రంగురంగుల ముగ్గులతో వాకిళ్లను తీర్చిదిద్దారు. సంక్రాంతి సంబరాలు పేడ ముద్దలతో గడ్డి పొసలతో వాకిలి అన్ని కనిపించాయి. నూతన దుస్తులు ధరించి అంగరంగ వైభవంగా సంక్రాంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

గజ్వేల్ నుంచి..గజ్వేల్ నియోజకవర్గం నుంచి కోళ్ల పందాలకు భీమవరం, కోనసీమ తదితర ప్రాంతాలకు భారీ ఎత్తున తరలిపోయారు. ప్రతి ఏట మాదిరిగా ఈసారి కూడా రూ.లక్షలను ఖర్చు చేసి కోడిపందాలలు, ఎడ్లబండ్ల, పందుల పందెంలో పాల్గొన్నందుకు పరుగులు పెట్టారు. ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ నాయకులు, రియల్ వ్యాపారులు ఆంధ్ర వైపు పరుగులు తీయడం కనిపించింది.

నవతెలంగాణ-నంగునూరు: సంక్రాంతి పండుగ పురస్కరించుకుని నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు ఆకర్షణీయంగా, ఆలోచనత్మాక మైనటువంటి ముగ్గులను వేశారు. పాడి పశువులను అందం గా, ఆకర్షణీయంగా అలంకరించారు. ఒకరికొకరు సంక్రాం తి, కనుము పండుగ శుభాకాంక్షలు తెలిజేసుకున్నారు.

పాడిపంటలతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ- రాయపోల్

గ్రామ దేవతల ఆశీర్వాదం, దయతో అనాజీపూర్ ప్రజలంతా పాడిపంటలు, సుఖసంతోషాలతో జీవించాలని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం రాయపోల్ మండలం అనాజీపూర్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా జరిగే జాతరలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని అనాజీపూర్ గ్రామంలో మూడు రోజులపాటు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జాతర నిర్వహిస్తారని, జాతర సందర్భంగా ప్రజలందరూ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉల్లాసంగా నిర్వహించుకోవాలని ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామ ప్రజలందరూ పాడి పంటలతో ఆరోగ్యంగా ఉండాలని గ్రామ దేవతలను కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య, రాయపోల్ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప మల్లేశం, నాయకులు కిష్టారెడ్డి, పాల రామాగౌడ్, జాఫర్, దుర్గాప్రసాద్, కిషన్, లక్ష్మారెడ్డి, కరుణాకర్ పాల్గొన్నారు.

టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పరామర్శ

నవతెలంగాణ-కోహెడ

మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన టైలర్స్ యూనియన్ సభ్యుడు బిట్ల కిషన్ తండ్రి బిట్ల కనకయ్య ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను బుధవారం మండల టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పరామ ర్శించారు. అలాగే 50 కిలోల బియ్యం, 15 కిలోల నూనె వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గుగ్గిళ్ళ శ్రీనివాస్, ఉపాధ్యాక్షుడు మొగిళిపాలెం కృష్ణంరాజు, ప్రధాన కార్యదర్శి బోగ ఆంజనేయులు, కోశాధికారి తుమ్మరాజు, కార్యదర్శి మెరుగు కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

